



Truth of News
RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం


http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 136 | శుక్రవారం 24 అక్టోబరు 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## మోదీ అందుకే కౌలాలంపూర్ వెళ్లడం లేదు: కాంగ్రెస్



**హైదరాబాదు-సూర్య వాస్తవం, అక్టోబరు 23:** అక్టోబర్ 26 నుంచి 28 వరకు మలేసియాలో జరగనున్న సమ్మిట్‌లో భారత ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా పాల్గొంటారు. ఇవాళ గురువారం మలేషి యా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీంతో ఫోన్‌లో మాట్లాడిన సం దర్భంగా మోదీ ఈ విషయాన్ని తెలియజే శారు. ఆసియాన్-భారత్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి తాము ఎదురు చూస్తున్నామని మోదీ తన X ఖాతాలో పోస్ట్ చేశారు. కాగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆసియా న్ భాగస్వామి దేశాల నాయకులను సమావేశా లకు హాజరు కావాలని మలే షియా ఆహ్వానిం చింది. ఇందుకోసం ట్రంప్ అక్టోబర్ 26న రెండు రోజుల పర్యటన కోసం కౌలాలంపూర్ కు వెళ్లనున్నారు. ఇదిలా ఉండగా, ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పి స్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేతిలో చిక్కుకోవడం ప్రధాని మోదీకి ఇష్టం లేకపోవడం వల్లే, కౌలాలంపూర్ వెళ్ల డం లేదని విమర్శిస్తున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'చాలా రోజులుగా ఈ సదస్సు కు మోదీ వెళ్తారా.. లేదా? అనే దాని గురించి ఊహాగానాలు ఉన్నాయి. ఇప్పుడు వెళ్లడం లేదని తేలిపోయింది.


- మిగతా 2లో..



## ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత..

హైదరాబాదు-సూర్య వాస్తవం, అక్టోబరు 23: తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన' ఎత్తివేతకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3) తొలగించాలని కేబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే పంచాయతీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3)ని సవరించే ఆర్డినెన్స్‌పై ఆ శాఖ మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతకం చేశారు. కేబినెట్ ఆమోదం పొందిన నేపథ్యంలో ఆర్డినెన్స్ బిల్లు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దగ్గరకు వెళ్లనుంది. గవర్నర్ ఈ బిల్లును ఆమోదిస్తే వచ్చే గ్రామీణ స్థానిక ఎన్నికల్లో ఇద్దరికి మించి పిల్లలు ఉన్నవారు కూడా పోటీ చేసేందుకు వీలు కలుగుతుంది. కాగా, 1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడానికి ఇద్దరు పిల్లల నిబంధనను అమల్లోకి తెచ్చింది. 1994 తర్వాత మూడో సంతానం కలిగిన వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా మారారు.

## ఆ తప్పు మళ్లీ చేయొద్దు!



### - నేతలకు సీఎం చంద్రబాబు హెచ్చరిక

అమరావతి-సూర్య వాస్తం, అక్టోబరు 23: తెలుగుదేశం పార్టీలో బాధ్యత లేకుండా ప్రవర్తించే నేతలని ఇక మీదట ఉపేక్షించబోనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వార్నింగ్ ఇచ్చారు. టీడీపీలో కొందరు నేతల క్రమశిక్షణా రాహిత్యంపై, మీడియా, సోషల్ మీడియాల్లో రచ్చకు దిగడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీలో ఇలాంటి పరిణామాలపై చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. వివిధ అంశాలపై నేతలు బహిరంగంగా విమర్శలు చేసుకోవడం, వివాదాలు సృష్టించేలా వ్యాఖ్యలు చేయడాన్ని సీరియస్‌గా తీసుకున్నారు సీఎం చంద్రబాబు. ఈ అంశాలపై దుబాయ్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావుతో మాట్లాడారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో వివాదానికి కారణమైన ఇద్దరు నేతలను పిలిచి మాట్లాడతానని సీఎం చంద్రబాబుకు చెప్పారు పల్లా శ్రీనివాస్. వాళ్లతో మాట్లాడాల్సిన అవసరం లేదని పల్లాకు స్పష్టం చేశారు ముఖ్యమంత్రి. యూఏఈ నుంచి వచ్చాక పార్టీలో ఘటనలు, నేతల వ్యవహారంపై తానే దృష్టి పెడతానని క్లారిటీ ఇచ్చారు చంద్రబాబు. ఏపీకి పెట్టుబడులు తీసుకువచ్చేందుకు తాను విదేశాల్లో పర్యటిస్తుంటే... కొంతమంది టీడీపీ నేతలు బాధ్యత లేకుండా ప్రవర్తిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు సీఎం చంద్రబాబు. పార్టీలో అయినా, ప్రభుత్వంలో అయినా పాజిటివ్ నెస్ దెబ్బతీసేలా, క్రమశిక్షణ ఉల్లంఘించేలా వ్యవహరించే వారిని ఇక ఉపేక్షించేది లేదని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. ఏమైనా ఇబ్బందులుంటే పార్టీ అంతర్గత వేదికలపై చర్చించాలని.. ఇలా బహిరంగంగా విమర్శలు చేయడం క్రమశిక్షణను ఉల్లంఘించడమేనని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. బాధ్యాతారాహిత్యమైన వ్యాఖ్యలతో అనవసరమైన చర్చకు తావిచ్చేలా నేతలు వ్యవహరించడం సమంజసం కాదని మందలించారు. క్రమశిక్షణ లేని టీడీపీ నేతలని కఠినంగా డీల్ చేయాల్సిన అవసరం వచ్చిందని అభిప్రాయపడ్డారు. అయితే, దుబాయ్ నుంచి సీఎం చంద్రబాబు ఇచ్చిన ఆదేశాలతో ఉమ్మడి కృష్ణా జిల్లా నేతల సమావేశాన్ని పల్లా శ్రీనివాస్ రద్దు చేశారు.

## కొనుగోళ్లలో జాగ్రత్తలు పాటించండి

### - విద్యుత్ సమీక్షలో సిఎస్ విజయానంద్



**అమరావతి-సూర్య వాస్తవం, అక్టోబరు 23:** నిరంతరం నాణ్యమెన సరఫరా కోసం విద్యుత్ కొనుగోళ్ల విషయంలో విద్యుత్ సంస్థలు కచ్చితమైన, ఆర్థికపరమైన జాగ్రత్తలు పాటించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ అధికారులను ఆదేశించారు.నవంబర్ విద్యుత్ కొనుగోలుపై విద్యుత్ సంస్థల అధికారులతో గురువారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో గరిష్ట ఉత్పత్తి సాధించేందుకు బొగ్గు నిల్వలు తగినంతగా ఉంచేందుందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. విటిపిఎస్, ఆర్‌టిపిపి ప్లాంట్ల పనులు మార్చి నాటికి పూర్తయ్యేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు తగిన చట్టపరమైన అనుమతులు త్వరగా పొందడం, టెండర్లు ప్రారంభించడం వంటి ప్రక్రియలను వేగవంతం చేయాలని ఆదేశించారు.



## చంద్రబాబుకు హైదరాబాద్‌తో ఏమి సంబంధంలేదు: వైఎస్ జగన్

హైదరాబాద్-సూర్య వాస్తవం, అక్టోబరు 23: 20 ఏళ్ల పాటు హైదరాబాద్‌తో చంద్రబాబుకు సంబంధమే లేదని వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. హైటెక్ సిటీకి నాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ శంకు స్థాపన చేయగా హైటెక్ సిటీ అభివృద్ధి తన వల్లేనంటూ బీరాలు పలుకుతున్నారని ఆరోపించారు. తాడేపల్లి నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి పాలన, చంద్రబాబు వ్యవహారశైలీపై విరుచుకుపడ్డారు. 2003-04లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం నుంచే హైదరాబాద్‌లో నిజమైన అభివృద్ధి మొదలైందని పేర్కొన్నారు. కేసీఆర్ రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేయడంతో హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందిందని ప్రశంసించారు.

## ఆర్బీఐ వద్ద భారీగా బంగారం.. ఎన్ని టన్నులంటే?



**అమరావతి-సూర్య వాస్తవం, అక్టోబరు 23:** బంగారం అంటే అందరికీ ఇష్టమే. మరీ ముఖ్యంగా మహిళలు అయితే పసిడిపై ప్రేమ ఎక్కువ ఉంటుంది.

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## ఏనుగుల గుంపులను ట్రాక్ చేయండి

### - ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



**అమరావతి-సూర్య వాస్తవం, అక్టోబరు 23:** పార్వతీపురం మన్యం జిల్లా సరిహద్దు ప్రాంతానికి ఒడిశావైపు నుంచి వస్తున్న మదపు టేనుగుల సమస్యలను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వన్య ప్రాణి బోర్డు స్టాండింగ్ కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన్యంలో ఏనుగుల సంచారం వల్ల జరుగుతున్న పంట నష్టం, ప్రాణనష్టంపై నివేదిక ఇవ్వాలని సూచించారు. రైతుల ఇబ్బందుల దృష్ట్యా ఎనుగుల కదలికలను ఎప్పటికప్పుడు ట్రాక్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండే, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం.మల్లిఖార్జున నాయక్, పిసిసిఎఫ్ పి.వి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

**ఇనాం భూములకు అన్నదాత సుఖీభవ**

ఇనాం, డీకేటి పట్టాలు ఉన్న రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింపజేయాలనే ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా ప్రతీ రైతుకి సాయం అందాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. పార్వతీపురం జిల్లాలోని వండువ పరిధిలో ఇనాం భూములు సాగు చేసుకుంటున్న రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తించేలా తక్షణం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులకు గురువారం సూచించారు. గ్రామంలో 653 మంది రైతులు ఇనాం భూములు సాగు చేసుకుంటుండగా, వారికి ఈ పథకంలో సాయం అందలేదనే విషయాన్ని పాలకొండ శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

**వాడపల్లి క్షేత్రానికి రహదారి**

కోనసీమ తిరుమలగా పేరొందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి జాతీయ రహదారి నుంచి గోదావరి గట్టు మీదగా నేరుగా చేరుకునేందుకు రహదారి నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆమోదం తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ నిధుల నుంచి రూ.6 కోట్లతో ఈ రహదారి నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. కొత్తపేట శాసన సభ్యులు బండారు సత్యానందరావు ఉపముఖ్యమంత్రిని కలిసి రహదారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో రహదారి నిర్మాణానికి ఆమోదం తెలిపారు.

## మోదీ అందుకే కౌలాలంపూర్ వెళ్లడం లేదు: కాంగ్రెస్

(మొదటిపేజీ తరువాయి)

అంటే, ప్రపంచ నాయకులను ఆలింగనం చేసుకొని ఫొటో తీసుకోవడంతో పాటు, తనని తాను విశ్వగురువుగా చాటుకొనే అవకాశాన్ని మోదీ కోల్పోయారు. మోదీ ఈ సదస్సుకు వెళ్లకపోవడానికి కారణం అమెరికా అధ్యక్షుడు ట్రం ప్ కూడా అక్కడ ఉండటమే. కొన్ని వారాల క్రితం ఈజిప్టులో జరిగిన గాజా శాంతి సమా వేశానికి కూడా మన ప్రధాని హాజరుకాలేదు' అంటూ జైరాం విమర్శలు గుప్పించారు. కాగా, మలేసియాలో ఈనెల 26 నుంచి 28 వరకు ఆసియాన్ సదస్సు జరుగనుంది. దీనికి ట్రంప్ తో సహా ప్రపంచ నాయకులు హాజరుకానున్నారు. ఇందులో మోదీ వర్చువల్‌గా పాల్గొంటున్నారు. విదేశాంగ మంత్రి జైశంకర్ మలేసియాలో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తారు.

## ఆర్బీఐ వద్ద భారీగా బంగారం.. ఎన్ని టన్నులంటే?

(మొదటిపేజీ తరువాయి)

అలానే అత్యవసర సమయాల్లో బంగారం ఆర్థికంగా ఉపయోగపడుతుంది. అందుకే ఎక్కువ మంది దీన్ని సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తారు. అలానే పసిడిని ఎంత ఎక్కువ నిలువ చేసుకుంటే అంతగా దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని సెంట్రల్ బ్యాంకులు నమ్ముతాయి. అయితే ప్రపంచ వ్యాప్తంగా నెలకున్న అస్థిరత్వం కారణంగా మన ఆర్బీఐ(%=దీ× +శీశ్రీఎ%) కూడా బంగారం కొనే వేగాన్ని పెంచింది. దీని ఫలితంగా ఆర్బీఐ వద్ద ఏకంగా 880 మెట్రిక్ టన్నుల మైలురాయిని దాటింది. ఆర్బీఐ విడుదల చేసిన తాజాగా నివేదిక ప్రకారం.. 2025-26 ఆర్థిక సంవత్సరంలోని ఈ తొలి 6 నెలల్లో మొత్తం 600 కిలోల బంగారాన్ని ఆర్బీఐ కొనుగోలు చేసింది. మరి..ఆర్బీఐ(%=దీ×%) భారీగా బంగారం నిల్వలు ఉంచింది. దీనికి సంబంధించిన పూర్తి సమాచారం కోసం వీడియోను వీక్షించండి.

## హైస్కూల్, జూనియర్ కళాశాల లోపెండింగ్ పనులకు నిధులు మంజూరు చేయండి



**సంగారెడ్డి-సూర్య వాస్తవం, అక్టోబరు 23:** హైస్కూల్, జూనియర్ కళాశాల లోపెండింగ్ పనుల కోసం మొత్తం 1 కోటి 30 లక్షల రూపాయల కోసం కలెక్టర్ కు నిర్మల, జగ్గారెడ్డివినతి పత్రం సమర్పించారు.ప్రభుత్వ బాయ్స్ హై స్కూల్, జూనియర్ కాలేజీ సంబంధించి పెండింగ్ పనులను పరిశీలించి నిర్మల, జగ్గారెడ్డి లు సమీక్ష చేసారు. హై స్కూల్ , కళాశాల మధ్య కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 50 లక్షలు...కలశాల లో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం 50 లక్షలు.. హై స్కూల్, కలశాల గ్రౌండ్ లో గ్రావెల్ కోసం 20 లక్షలు... హై స్కూల్ లో కొత్తగా నిర్మించిన బిల్డింగ్ పెయింటింగ్ కోసం 10 లక్షలు.. మంజూరు చియాలని కోరారు.... ఆరు నెలల కిందట బాయ్స్ హై స్కూల్, జూనియర్ కళాశాల ను వేరు చేస్తూ ప్రహారీ గోడ నిర్మించాలనే ప్రతిపాదన వచ్చింది.... ఎందుకు ఇప్పటివరకు పూర్తి కాలేదు.... బడ్జెట్ లేకపోవడం తో పనులు జరగలేదు అని సమాధానమిచ్చి న అధికారులు... ప్రహారీ గోడ, గేట్ నిర్మాణం , ఇతర పనుల కోసం 50 లక్ష లు ఖర్చు అవుతుందని తెలిపిన అధికారులు... 50 లక్షల నిధుల కోసం కలెక్టర్ కు టీజీఐఐసి చైర్ పర్సన్ లెటర్ హెడ్ పై వినతి పత్రం ఇవ్వాలని సూచించారు.జూనియర్ కళాశాల లో సెకండ్ ఫ్లోర్ లో అదనపు తరగతి గదుల ఏర్పాటు, సేఫ్టీ వాల్ లు, సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని జగ్గారెడ్డి నీ కోరిన ప్రిన్సిపాల్.... అదనపు తరగతి గదులు, సేఫ్టీ వాల్, గ్రిల్స్ కోసం మరో 50 లక్షల నిధుల కు కలెక్టర్ కు లేఖ ఇవ్వాలని సూచించిన జగ్గారెడ్డి.... జూనియర్ కళాశాల లో నిరుపయోగంగా శిథిలావస్థ లో ఉన్న భవనాలను కూల్చి వేసేందుకు కలెక్టర్ కు సమాచారం అందించాలని అన్నారు. కూల్చివేత లకు సంబంధించి ప్రొసీజర్ త్వరగా పూర్తి చేసి కూల్చివేత పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించిన జగ్గారెడ్డి...జూనియర్ కళాశాల, హై స్కూల్ గ్రౌండ్ , ప్లే గ్రౌండ్‌లో వర్షం పడితే నీళ్ళు నిలుస్తున్నాయని జగ్గారెడ్డి దృష్టికి తీసుకువచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు.... గ్రావెల్ కోసం 20 లక్షల రూపాయ లు ఖర్చు అవుతుందని, అందుకోసం కలెక్టర్ కు వినతి పత్రం అందించా లని సూచించారు. బాయ్స్ హై స్కూల్ లో మన ఊరు మన బడి కింద నిర్మించిన రెండు అంతస్తుల బిల్డింగ్ కు కలర్ లు వేయాలని జగ్గారెడ్డి కి తెలిపిన ఉపాధ్యాయులు.... పెయింటింగ్ కోసం 10 లక్షల రూపాయల నిధుల కోసం లేఖ ఇవ్వాలని సూచించారు.

## ఫ్యూచర్ ఒలంపియన్స్‌ను తీర్చిదిద్దుతాం




**- స్పోర్ట్స్అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి**

**- ఫ్యూచర్ ఒలంపియన్స్ కిడ్స్ వింటర్ గేమ్స్ 2025 పోస్టర్ ఆవిష్కరణ**

**హైదరాబాద్-సూర్య వాస్తవం, అక్టోబరు 23:** భావి ఛాంపియన్లను తీర్చిదిద్దాలంటే చిన్ననాటి నుండే క్రీడల్లో ఆసక్తి కలిగిన వారిని గుర్తించి ప్రోత్సహించాలని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి అన్నారు. ఫ్యూచర్ ఒలంపియన్స్ ఆధ్వర్యంలో నవంబర్ 22 23 తేదీల్లో గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరుగనున్న కిడ్స్ వింటర్ గేమ్స్ 2025 పోస్టర్ ను వి సి అండ్ ఎండి డాక్టర్ సోని బాల దేవి తో కలిసిఈరోజు ఆయన తన కార్యాలయంలో ఆవిష్కరించారు.సెల్ ఫోన్ గేమ్స్ కు బానిసలు అవుతున్న పసిపిల్లలను క్రీడల పట్ల ఆసక్తి కలిగించి వారిని భావి ఛాంపియన్లుగా తీర్చిదిద్దడానికి ఫ్యూచర్ ఒలంపియన్స్ సంస్థ కృషి చేయడం సంతోషకరమని ఆయన అన్నారు.పసితనం నుండే క్రీడల పట్ల ఆసక్తి కలిగించే విధంగా ఆరు నెలల పసిపాపల నుండి 6 సంవత్సరాల పిల్లల కోసం వివిధ కార్యక్రమాలు రూపొందించి పిల్లల్లో క్రీడా ఆసక్తి కలిగించడం సంతోషకరమని ఆయన అన్నారు. ఒలంపిక్ తరహా పోటీలను చిన్నపిల్లలకు అర్థమయ్యే విధంగా, వారికి ఆసక్తి కలిగిన క్రీడాంశం లో వారు రాణించేట్లుగా వివిధ దేశాల్లో ప్రాచుర్యంలో ఉన్న మాదిరిగా ఫ్యూచర్ ఒలంపియన్స్ సంస్థ ఆలోచనలు చేయడం పట్ల ఆయన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి ,రవీందర్ స్పెషల్ ఆఫీసర్ ఎస్ఎం భాష మరియు ఫ్యూచర్ ఒలంపియన్స్ ఫౌండర్ కే శివప్రసాద్ జనరల్ మేనేజర్

# ఆస్ట్రేలియాకు ఆక్వా ప్రొడక్ట్స్

**విజయవాడ-సూర్య వాస్తవం, అక్టోబరు 23:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పేరు చెబితేనే ఇప్పుడు ప్రపంచ దేశాలు ఆగ్రహంతో ఊగిపోతున్నాయి. పన్నులు పెంచి ప్రపంచ దేశాలను కోలుకోలేని దెబ్బతీశారు. ఆ దేశానికి ఉత్పత్తి అయ్యే అన్ని రకాల వస్తువుల పై భారీగా సుంకం పెంచి ప్రపంచంలో చాలా దేశాలను ఇబ్బంది పెట్టారు. అందులో బాధిత దేశంగా ఇండియా ప్రథమ స్థానంలో ఉంది. అక్కడ పెంచిన సుంకాలతో మన దేశంపై పెద్ద ప్రభావమే పడుతోంది. ముఖ్యంగా ఆక్వారంగం కష్టాల్లో పడింది. రొయ్యల ధరలు పడిపోవడంతో రైతులు ఆందోళనతో ఉన్నారు. సరిగ్గా ఇటువంటి సమయంలోనే ఏపీ మంత్రి నారా లోకేష్ చతురతతో వ్యవహరించారు. అమెరికా ద్వారా జరిగిన నష్టాన్ని ఆస్ట్రేలియాతో బత్తి చేయడంలో లోకేష్ సక్సెస్ అయ్యారు. ఇది నిజంగా ఏపీలోని ఆక్వారంగానికి ఉపశమనం కలిగించే విషయమే. అగ్రరాజ్యం అమెరికాకు ఏపీ నుంచి ఆక్వా ఉత్పత్తులుఎక్కువగా ఎగుమతి అవుతుంటాయి. మొత్తం 100% ఉత్పత్తుల్లో 90 శాతం అమెరికాకే తరలిస్తుంటారు. అయితే ఆక్వాపై అమెరికాలో సుంకాలు పెంచడంతో.. ఏపీలో వాటికి సంబంధించిన ఉత్పత్తుల ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ఆక్వాతో పాటు పదిరకాల అనుబంధ రంగాలపై కూడా ఇది ప్రభావం చూపింది.

ఒక్కసారిగా రొయ్యల ధరలు సైతం పతనం అయ్యాయి. వాస్తవానికి మన రొయ్యలు జపాన్, చైనా తదితర దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. అయితే అమెరికాకు ఎగుమతి అవుతున్న ఉత్పత్తులపై సుంకం విధించడంతో అక్కడ డోర్ క్లోజ్ చేసినట్లు అయింది. దీంతో దేశీయ మార్కెట్ రంగంపై ఏపీ ఆక్వా ఆధారపడాల్సి వచ్చింది. మరోవైపు జపాన్ తో పాటు చైనాకు పరిమిత స్థాయిలోనే ఎగుమతులు అవుతున్నాయి. ఇటువంటి సమయంలో ఆస్ట్రేలియా ఏపీ ఆక్వా ఉత్పత్తులను ఎగుమతి చేసుకునేందుకు ముందుకు రావడం శుభ పరిణామం. దీని వెనుక మంత్రి నారా లోకేష్ కృషి ఉంది. ఆస్ట్రేలియా ఆక్వారంగా అధికారులు, ప్రతినిధులు తో సమావేశం అయిన లోకేష్ వారిని ఒప్పించగలిగారు.ఆస్ట్రేలియా గతంలో భారత్ నుంచి రొయ్యలను దిగుమతి చేసుకునేది. అయితే వైట్ స్పాట్ వైరస్ రొయ్యలు కావడంతో భారత్ నుంచి దిగుమతులను రద్దు చేసుకుంది. అప్పటినుంచి మన రొయ్యలపై ఆస్ట్రేలియాలో నిషేధం కొనసాగుతోంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా సముద్ర ఉత్పత్తుల పరిశ్రమ ప్రతినిధులతో లోకేష్ సమావేశం అయ్యారు.

ఏపీ ఆస్ట్రేలియా మధ్య ఆక్వా ఎగుమత్తుల అంశంపై వారితో చర్చించారు. ఏపీలో ఈ రంగం అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. దీనికి వారు సానుకూలంగా స్పందించారు. 2027 అక్టోబర్ 20 వరకు భారతీయ రొయ్యలను ఆస్ట్రేలియా దిగుమతి చేసుకునేందుకు అంగీకరించింది. ఈ మేరకు అక్కడి ప్రతినిధులు ఆమోదం తెలిపిన డాక్యుమెంట్లను జతచేస్తూ నారా లోకేష్ ట్వీట్ చేశారు. ఏ ఏ రకాల రొయ్యలు? ఎంత ధరకు దిగుమతి చేసుకుంటారు? అన్న వివరాలను ఆ పత్రాలలో ప్రస్తావించారు.నారా లోకేష్ ట్వీట్ ఇప్పుడు వైరల్ అవుతోంది.' భారతదేశ నుంచి ఆస్ట్రేలియాకు రొయ్యల ఎగుమతుల్లో ఒక పెద్ద అడ్డంకి తొలగిపోయింది. గతంలో తెల్ల మచ్చ వైరస్ ఉన్న రొయ్యలను తొక్క తీయకుండా ఆస్ట్రేలియా దిగుమతి చేసుకోలేదు. కానీ ఇప్పుడు భారత్ నుంచి వచ్చే ఆ రొయ్యల దిగుమతికి ఆస్ట్రేలియా అనుమతి ఇచ్చింది. ఈ విజయం వెనుక భారత్, ఆస్ట్రేలియా ప్రభుత్వాల కృషి ఎంతో ఉంది. వారికి నా కృతజ్ఞతలు. ఒకే మార్కెట్ పై ఆధారపడకుండా.. కొత్త మార్కెట్లను ఓపెన్ చేయడం చాలా ముఖ్యం ' అన్నారు మంత్రి నారా లోకేష్. వాస్తవానికి ఆస్ట్రేలియాతో పాటు సౌదీ అరేబియాలో మన రొయ్యలకు గిరాకీ ఉంది. అయితే తాజాగా ఆస్ట్రేలియా ప్రభుత్వం అంగీకారం తెలపడంతో సుమారు 8వేల కంటైనర్ల రొయ్యలను ఎగుమతి చేసే అవకాశం ఉంది. అమెరికాతో సమానమైన ధర లభిస్తుందని తెలుస్తోంది. మొత్తానికైతే ట్రంప్ కొట్టిన దెబ్బను ఆస్ట్రేలియాతో భర్తీ చేశారు మంత్రి నారా లోకేష్.

## బయిటకు రా... కేడర్‌లో ఒక్కటే డిమాండ్

**విజయవాడ-సూర్య వాస్తవం, అక్టోబరు 23:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్కువ సమయం బెంగళూరులోనే ఉంటున్నారు. ఇప్పటికే 2024 ఎన్నికల్లో ఓటమి పాలయి దాదాపు రెండేళ్లకు దగ్గరపడుతుంది. ఇప్పటికైనా బెంగళూరు వదిలి తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో నేతలకు, ముఖ్యమైన కార్యకర్తలకు అందుబాటులో ఉండాలన్న డిమాండ్ ఎక్కువగా వినపడుతుంది. నెలలో ఇరవై నాలుగు రోజులు బెంగళూరులోనే జగన్ ఉంటున్నారు. కేవలం ఆరు రోజులు మాత్రమే తాడేపల్లికి వస్తున్నారు. అదీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకో.. నేతలతో సమావేశమవ్వడానికో ఆయన వస్తున్నారు. కానీ ఇకపై లాభం లేదని, ఇప్పటికే సమయం మించి పోయిందని, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదవుతున్నాయని, నేతలు కూడా బయటకు ఇంకా రావడం లేదని, దీనికి ప్రధాన కారణం జగన్ ఇక్కడ ఉండకపోవడమేనన్న అభిప్రాయం కార్యకర్తల్లో బలంగా కనిపిస్తుంది.. కానీ రాయలసీమలో అతి తక్కువ సార్లు మాత్రమే జగన్ పర్యటించారు. నిజానికి ఓటు బ్యాంకు, వైసీపీకి పట్టున్న రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు. రాయలసీమలో వైసీపీ నేతల మధ్య సఖ్యత కొరవడింది. ఇప్పటి నుంచే సీట్ల కోసం కొందరు ప్రయత్నిస్తున్నారు. మరికొందరు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. పటిష్టమైన క్యాడర్ ఉన్న రాయలసీమను అలా వదిలేస్తే రానున్న కాలంలో ఎలా అన్న ప్రశ్న వినపడుతుంది. జగన్ మాత్రం ఇంకా టైముందని చెబుతున్నారు. కానీ అప్పటికి నష్టం తీవ్రత మరింత పెరిగే అవకాశముందన్న ఆందోళన పార్టీ నేతల్లో కనిపిస్తుంది. క్షేత్ర స్థాయిలో నాయకత్వం... నిజానికి ఇప్పటి వరకూ పార్టీకి క్షేత్రస్థాయిలో సరైన నాయకత్వం లేదన్నది వాస్తవం. నియోజకవర్గాల్లో బూత్ లెవెల్ కమిటీలను నియమించాలని కొద్దిరోజుల క్రితం జగన్ నేతలను ఆదేశించినప్పటికీ అవి కార్యరూపం దాల్చలేదు. చాలా నియోజకవర్గ ఇన్ ఛార్జుల విషయంలోనూ ఇంకా జగన్ నుంచి క్లారిటీ లేదు. గత ఎన్నికల్లో నియోజకవర్గాలను మార్చారు. అయితే అక్కడ గత ఎన్నికల్లో పోటీ చేసిన నేతలు వెళ్లడం లేదు. మరొకవైపు జోగి రమేష్ వంటి నేతలు తాము మైలవరంలో వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించుకుంటున్నారు. ఇలాంటి సమయంలో జగన్ బయటకు వస్తేనే తప్ప ఈ సమస్యలకు తెరపడదు. కానీ ఆయన బెంగళూరు వదిలి రాకపోవడంతో క్యాడర్ కు అదే బెంగ పట్టుకుందంటున్నారు.

## సొంత సామాజికవర్గంలోనే తప్పుతున్న పట్టు

**ఏలూరు-సూర్య వాస్తవం, అక్టోబరు 23:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ నీతి నిజాయితీల పట్ల ఎవరికీ అనుమానం లేదు. అదే సమయంలో ఆయన మౌనం కూడా పార్టీని డ్యామేజీ చేస్తుందంటున్నారు. ప్రభుత్వ నిర్ణయాల విషయాల్లో కానీ, కొన్ని సంఘటనలపై కానీ పవన్ కల్యాణ్ సరైన రీతిలో స్పందించకుండా సైలెంట్ గా ఉండటం ప్రధానంగా జనసేన పార్టీ నేతలు, క్యాడర్ లోనూ అంతకంటే ముఖ్యంగా కాపు సామాజికవర్గంలోనూ అసంతృప్తి ఉంది. ప్రశ్నిస్తానని పార్టీని పెట్టిన పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ విషయాన్ని మరిచిపోయారన్న అభిప్రాయం ఎక్కువ మంది కాపు సంఘాల నేతలు కూడా వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో పవన్ వైఖరిని ప్రశ్నిస్తూ పోస్టులు పెడుతున్నారు.. కానీ పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆయన భాగస్వామి. ఆయనే ప్రశ్నిస్తే ప్రభుత్వానికి ఇబ్బందులు ఎదురవుతాయి. అదే సమయంలో కొన్ని కేసులకు సంబంధించి ప్రభావం చూపే అవకాశముంది. అయితే పవన్ కల్యాణ్ మాత్రం అంతర్గత సంభాషణల్లో రాష్ట్రంలో శాంతి భద్రతలు అంత బాగా లేవన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఎక్కువగా అత్యాచారాలు, హత్యలు జరుగుతుండటం పట్ల ఆయన కలత చెందినట్లు పార్టీకి చెందిన ముఖ్య నేతలు చెబుతున్నారు. గతంలోనే హోం మంత్రి పదవిని తాను తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించిన పవన్ కల్యాణ్ తర్వాత పదుల సంఖ్యలో జరిగిన సంఘటనలపై మాత్రం బాహాటంగా స్పందించకపోవడాన్ని కాపు సంఘం నేతలు ప్రశ్నిస్తున్నారు... అయితే పవన్ కల్యాణ్ కేవలం తాను కాపు సామాజికవర్గానికి సంబంధించిన నేతను కాదని, అన్నివర్గాలకు చెందిన నేతనని గుర్తు చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాలను కొన్నింటిని మంత్రి వర్గ సమావేశంలో ప్రశ్నిస్తున్నారని, కానీ బహిరంగంగా మాట్లాడే అవకాశం ఆయనకు ఇప్పుడు ఉండదని పార్టీ నేతలు చెబుతున్నారు. అయినా ఎప్పటికప్పుడు అన్యాయం జరిగితే వెంటనే స్పందిస్తున్నారని, అందుకు ఉదాహరణ భీమవరం డీఎస్పీ జయసూర్యపై చంద్రబాబుకు ఫిర్యాదు చేశారని ఉదహరిస్తున్నారు. సివిల్ వ్యవహారాల్లో తలదూరుస్తున్నారని, వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని మంత్రి నాదెండ్ల ద్వారా చంద్రబాబుకు సమాచారం అందించారని అంటున్నారు. అయినా సరే పవన్ కల్యాణ్ మాత్రం ఇంతకు ముందులా ఫోర్స్ గా లేకపోవడం, అన్యాయాన్ని ప్రశ్నించకపోవడంపై సొంత పార్టీ నేతలతో పాటు కాపు సామాజికవర్గం నుంచి కూడా విమర్శలను ఎదుర్కొనాల్సి వస్తుంది.

# పదవీ విరమణ వెతలు

**హైదరాబాద్-సూర్య వాస్తవం, అక్టోబరు 23:** రిటైల్ ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర ఆవేదనలో ఉన్నారు. ప్రభుత్వ తీరుతో వారు కంట కన్నీరు పెడుతున్నారు. పెన్షనరీ బెనిఫిట్స్ అందక.. వైద్యానికి డబ్బుల్లేక ప్రాణాపాయ స్థితిలో కొందరు కొట్టుమిట్టాడుతుంటే.. మరికొందరేమో బలవన్మరణాలకు పాల్పడు తున్నారు. ఇంట్లో ఎదిగిన బిడ్డ పెళ్లి చేయలేక నరకయాతన పడుతున్నారు.ఉద్యోగ విరమణ పొందాక జీవిత కాలం దాచుకున్న డబ్బు వస్తుందనుకొని తెలిసిన వాళ్ల నుంచి.. బ్యాంకుల నుంచి రుణం తీసుకున్న వారు దానికి వడ్డీ, ఈఎంఐలు కట్టలేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజలకు సేవలందించి, రిటైర్మెంట్ తర్వాత వచ్చే బెనిఫిట్స్ కోసం కార్యాలయాల చుట్టు తిరిగితే పనికావడంలేదు. పైగా ఫైల్ క్లియర్ చేయాలంటే వచ్చే మొత్తంలో 10 నుంచి 20 శాతం వరకు తమకివ్వాలని అధికారులు అడుగుతున్నారని పెన్షనర్లు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వం పలుమార్లు సమీక్ష చేసినా వారి పరిస్థితి మార దంలేదు. పదవీ విరమణ పొంది ఏడాదిన్నర అవుతున్నా బెనిఫిట్స్ అందక ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఇటీవల నల్లగొండ జిల్లాలో తనకు రావాల్సిన బెనిఫిట్స్ అందకపోవడంతో మనోవేదనతో ఓ విశ్రాంత ఉపాధ్యాయుడు ఇంటినుంచి వెళ్లిపోయారు. ఆయన ఎక్కడున్నాడో ఆచూకీ తెలియక కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.కే కొండయ్య అనే మరో ఉపాధ్యా యుడు 'ప్రాణాపాయ స్థితిలో ఉన్నా ను. ఎప్పుడు చనిపోతానో తెలియదు. ఆరో గ్యం విషమించింది. కడసారైనా తన రిటైర్మెంట్ బెనిఫిట్స్ చూసే భాగ్యం కలిగించం' దని ప్రభుత్వానికి మొరపెట్టుకొని ఇటీవల చనిపోయిన ఘటన అందరినీ కలిచివేసింది.ముప్పు ఏళ్ల పాటు ప్రజలకు సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రిటైర్మెంట్ తర్వాత రావాల్సిన బెనిఫిట్స్ రాక, తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కనీసం వైద్యానికి డబ్బులు అందక అనారోగ్యం పాలవుతున్నారు. కేసీఆర్ పెంచి న ఉద్యోగ విరమణ వయసు వల్ల నిలిచిపోయిన రిటైర్మెంట్లు 2024 మార్చి 31తో ప్రారంభమ య్యాయి.అప్పటినుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెలా దాదాపు వెయ్యి మంది వరకు ఉద్యోగ విరమణ పొందుతూ వస్తున్నారు. ఇప్పటివరకు 8,672 మంది రిటైర య్యారు. పదవీ విరమణ పొంది ఏడాదిన్నర అవుతున్నా బెనిఫిట్స్ మాత్రం అందడంలేదు. వీరందరికీ గ్రాట్యూటీ, జీపీఎఫ్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, టీజీఎల్ఐ, కమ్యూటేషన్, జీఐఎస్ లాంటి బెనిఫిట్స్ కింద దాదాపు రూ. 10 వేల కోట్ల నుంచి రూ.13 వేల కోట్లు వరకు ప్రభుత్వం విడుదలచేయాల్సి ఉంది. సాధారణంగా రిటైర్మెంట్ అయిన ఉద్యోగు లు పనిచేసిన కాలంలో జమ చేసుకున్న జీపీఎఫ్‌తో పాటు, ఇతర ప్రయోజనాలు అన్నిం టినీ కలిపి రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను ప్రభుత్వం అందజేయాల్సి ఉంది. కానీ ప్రభుత్వం నెలలు గడుస్తున్నా పెన్షనర్లకు ఆ సొమ్మును ఇవ్వడంలేదు.బీఆర్ఎస్ ప్రభుత్వం 2021లో ఉద్యోగుల రిటైర్డ్‌మెంట్ వయసును 58 ఏళ్ల నుంచి 61 ఏళ్లకు పెంచింది. ఆర్థిక భారంతో రిటైర్డ్‌మెం ట్ బెనిఫిట్స్ ఇవ్వలేకనే అప్పట్లో ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు ను పెంచింది. దాంతో 2024 మార్చి 31 వరకు ఉద్యోగుల రిటైర్డ్‌మెంట్లే లేవు. ఏప్రిల్ నుంచి ప్రారంభమయ్యాయి. 2024లోనే 7,995 మంది రిటై రయ్యారు.ఈ ఏడాది 9,630మంది అవుతా రు, 2026లో 9,719 మంది, 2027లో 9,443 మంది, 2028లో 7,213 మంది పద వీ విరమణ చేయనున్నారు. 2024 ఏప్రిల్ నుంచి రిటైర్ అవుతున్నవారికి ప్రభుత్వం సొమ్ములు చెల్లించడం లేదు. ఉద్యోగుల క్యాడర్ (స్థాయి)ను బట్టి ఇలా ఒక్కో ఉద్యోగికి కనీసం రూ.30 లక్షలు, అత్యధికంగా రూ.80 లక్షలు రావల్సి ఉంది.ఇందులో జీపీఎఫ్ కిం ద ఒక్కో ఉద్యోగికి దాదాపు రూ. 10 నుంచి రూ.12 లక్షలు, గ్రాట్యూటీ కింద రూ.16 లక్షల వరకు, లీవ్ ఇన్‌క్యాష్‌మెంట్ కింద రూ. 3 నుంచి 5 లక్షలు, కమ్యూటేషన్ కింద రూ.7 లక్షల నుంచి రూ. 15 లక్షలు, టీజీఎల్ఐ కింద రూ.5లక్షల వరకు, జీఐఎస్ కింద రూ.20 వేల వరకు బెనిఫిట్స్ రావాల్సి ఉంది. ఉద్యోగుల జేఏసీ ప్రభుత్వంతో గతంలో జరిపిన చర్చల నేపథ్యంలో.. మెడికల్ రీయింబర్స్‌మెంట్, జీపీఎఫ్ డబ్బులు గత నెలలో కొంత మొత్తంలో మంజూరు చేశారు.రిటైరైన ఉద్యోగులు) పోరుబాటకు సిద్ధమవుతున్నారు. ఇందుకు యాక్షన్ ప్లాన్ ప్రకటించారు. రిటైరైన పెన్షనర్లకు ఉద్యో గ విరమణ తర్వాత చెల్లించాల్సిన బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పోరుకు సన్నద్ధమవుతున్నారు. బెనిఫిట్స్ అన్నీ విడుదల చేయా లని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకోరానున్నారు. ధర్నా చౌక్ వేదికగా నిరసన తెలపాలని తెలంగాణ ప్రభుత్వ పెన్షన్‌దారుల జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయించింది.పెండింగ్‌లోని బిల్లులన్నీ ఒకేసారి విడుదల చేయాలని అల్టిమేటం జారీచేసింది. నవంబర్ 10లోపు పెన్షనరీ బెనిఫిట్స్ జీపీఎఫ్, జీఎల్ఐ, గ్రాట్యూటీ, కమ్యూటేషన్, లీవ్ఎన్‌క్యాష్‌మెంట్ నిధులు విడుదల చేయాలని డెడ్‌లైన్ జారీచేసింది. లేకుంటే నవంబర్ 17న పెన్షనర్ల కుటుంబ సభ్యులతో కలిసి 33 సంఘాలతో జేఏసీ భారీ ధర్నాను ఇందిరా పార్క్ ధర్నా చౌక్‌లో చేపట్టబోతోంది. ప్రభుత్వానికి నేడో రేపో జేఏసీ నోటీసులను అందించనుంది.బిల్లులు అందక కొంత మంది ఉద్యోగు లు, హెచ్ఎంలు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్నారు. దీనిపై విచారిస్తున్న హైకోర్టు నాలుగు , ఆరు వారాలు గడువులోగా ఇవ్వాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసిన సం దర్భాలు ఉన్నాయి. బెన్‌ఫిట్స్ ఇవ్వాలని కోర్టు ఆదేశాలిస్తున్నా, కొందరు అధికారులు చెల్లించ బడంలేదు. విడుదల చేయాలంటే 10 నుంచి 20 శాతం కమీషన్లు అడుగుతున్నట్లు విమర్శలున్నాయి. ఇచ్చేవారి బిల్లులను చకచక క్లియర్ అవుతున్నట్లుగా తెలుస్తోంది. కమిషన్లు అడిగేవారు కూడా ఒకనాడు పదవీ విర మణ పొందాల్సిందే కదా.. అని పలువురు రిటైర్డ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సంపాదకీయం

# ఆసక్తికరంగా మారుతున్న బీహార్ పాలిట్రిక్స్

రాజకీయాలు ఎప్పుడు ఎలా మారతాయో తెలియదు. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రు లు ఉండరనే నానుడి దశాబ్దాలుగా విం టూనే ఉన్నాం. భారత రాజకీయాల్లో అనే క మార్లు ఇది రుజువైంది. రెండు పార్టీల మధ్య పొత్తు కానీ, పలు పార్టీలు కలిసి కూ టమి ఏర్పాటు చేయడం, రాజకీయ అవసరాల కోసం రాత్రికి రాత్రి నాయకులు కండువాలు మార్చడం పరిపాటైపోయిం ది. ఇక్కడ స్నేహం, మోజు లాంటివి ఉండ వు.జాతీయ, రాష్ట్ర రాజకీయాల్లో ఫిరాయింపుల సునామీ వేగంగానే సంభవిస్తుం టాయి. ఈ మార్పుల గురించి ప్రజలు పట్టించుకోవడం మర్చిపోయారు. అయితే ఇప్పుడు బీహార్ ఎన్నికల దృష్ట్యా దేశం చూపు మొత్తం అటు వైపే మళ్లింది. ఈ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు అధికార, ప్రతిపక్ష కూటములకు కీలకంగా మారాయి. బీహార్‌లో అధికారాన్ని హస్తగతం చేసుకోడానికి కాంగ్రెస్, ఆర్జేడీ, జేఎంఎం, ఇతర పార్టీలతో కలిసి 'మహాఘట్ బంధన్' కూటమిగా ఏర్పడింది.ఈ దఫా అసెంబ్లీ ఎన్నికల్లో కచ్చితంగా రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకోవాలని కృతనిశ్చయంతో ఈ కూటమి పావులు కదుపు తుంది. మరోవైపు అధికార ఎన్డీఏ కూట మి సీట్ల పంపకంలో చాణక్యత ప్రదర్శించింది. ప్రతిపక్ష మహాఘట్ బంధన్ కూట మికి సీట్ల పంపకంలో తేడాలు వచ్చి ఊ హించని విధంగా బీహార్ ఎన్నికల్లో కొత్త పంచాయతీ తెరపైకి వచ్చింది.ఏకంగా మ హా కూటమి నుంచి జార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) వైదొలిగిందనే ప్రచా రం జోరుగా జరుగుతుంది. ఇదే జరిగితే అధికార కూటమికి కలిసి వచ్చే అంశంగా చెప్పవచ్చు. ఇక జేఎంఎం పార్టీ బీహార్‌లో ఆరు అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టనున్నట్లు స్పష్టం చేసింది. ఒకవేళ కూటమి నుంచి బయటకు వచ్చినా, 2025 అసెంబ్లీ ఎన్నికలకు ముందు మహా కూటమితో జేఎంఎం తెగతెంపులు చేసుకున్నా ఒక ముఖ్యమైన పరిణామంగా మా రబోతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.బీహార్‌లో ఇప్పటికే ఎన్నికల వాతావరణం వేడెక్కింది. తాజాగా మహాకూట మిలో సీట్ల పంపకాల అంశం మరింత వేడిని పెంచింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో రోజురోజుకు పరిణామాలు మారు తూ వస్తున్నాయి. ఇప్పటికే మొదటి విడత ఎన్నికలకు సంబంధించిన నామినేషన్లు వేసిన ఎన్డీయే ఎన్నికల ప్రచారంలో దూ సుకుపోతుంది. కానీ మహాఘట్ బంధన్‌లో మాత్రం సీట్ల పంచాయతీ నేటికి తెగ లేదు. ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలు పరస్పరం సీట్ల విషయంలో విభేదాలు తలెత్తడంతో కూటమిలో అసహజ పరిస్థితి నెలకొంది.కాంగ్రెస్‌కు కేటాయించిన కొన్ని స్థానాల్లో ఆర్జేడీ నాయకులు తమ అభ్యర్థులను నిలబెట్టడం తీవ్ర అసహనానికి దారితీసింది. ముఖ్యంగా బీహార్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ రామ్ కుటుంబ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఆర్జేడీ అభ్యర్థి నా మినేషన్ దాఖలు చేయడం ఉద్రిక్తతను పెంచింది. ఇదే సమయంలో, జార్ఖండ్ ముక్తి మోర్చా కూడా అసంతృప్తి వ్యక్తం చేసింది. కూటమిలో తగిన సీట్లు దక్కకపోవడంతో బీహార్ ఎన్నికల్లో ఒంటరిగా బరి లోకి దిగుతామని ఆ పార్టీ ప్రకటించింది.నియోజకవర్గాల్లో తమ అభ్యర్థులను దింపనున్నట్లు జేఎంఎం నేతలు వెల్లడించారు. కానీ తెల్లారే సరికి జేఎంఎం పోటీ నుంచి తప్పుకున్నట్లు ప్రకటించడం ఆశ్చర్యపరిచింది. ఎన్నికల సమయంలో పాత పొత్తుల భగ్నం, కొత్త పొత్తులు ఏర్పడడం షరామామూలే. 'మహాఘట్ బంధన్' కూటమిలో సీట్ల పంచాయతీ చర్చలు ఇం కా స్పష్టతకు రాకపోవడంతో, ఆర్జేడీ??కాంగ్రెస్ మధ్య అవిశ్వాస వాతావరణం ఏర్ప డుతుంది. ఈ విభేదాలు పరిష్కారం కాకపోతే, రాబోయే ఎన్నికల్లో మహా కూటమి ప్రభావం తగ్గే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.బీహార్ రాజకీయ రంగంలో వంశపారంపర్య పార్టీల ఆధిపత్యం కొనసాగు తోంది. ఎన్నికల సమయంలో వారసత్వ రాజకీయాలను ప్రచారాస్త్రంగా మార్చుకుని ప్రత్యర్థులపై విరుచుకుపడడం చూ స్తుంటాం. కానీ బీహార్‌లో మాత్రం అలాం టి దాడికి తావులేదు. అన్ని రాజకీయ పా ర్టీలు ఇలాంటి వారసత్వ రాజకీయాలు పు ణికి పుచ్చుకున్నవే. అధికార బీజేపీ, జేడీ యూ మొదలుకొని ఆర్జేడీ సహా అన్ని పార్టీలది అదే తీరు.అభ్యర్థుల్లో గణనీయమైన సంఖ్యలో స్థిరపడిన రాజకీయ నా యకుల కుమారులు, కుమార్తెలు, భార్య లు, దగ్గరి బంధువులు ఎక్కువగా ఉన్నా రు. రాఘోపూర్ నుంచి ఆర్జేడీకి చెందిన తేజస్వి యాదవ్ (లాలూ వారసుడు), తా రాపూర్ నుంచి బీజేపీకి చెందిన సామ్రాట్ చౌదరి (మాజీ మంత్రి శకుని చౌదరి కుమారుడు), రఘునాథ్‌పూర్ నుంచి ఆర్జేడీకి చెందిన ఒసామా షాహాబ్ (దివంగత మహ్మద్ షాబుద్దీన్ కుమారుడు) ఉన్నా రు.ఈ అసెంబ్లీ ఎన్నికల సమరానికి 'సై' అంటున్నారు. పార్టీల్లో వారసుల తీరును చూస్తుంటే సైద్ధాంతిక నిబద్ధత రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య సూత్రాలను వా రు పెద్దగా పట్టించుకోవడం లేదనే విష యం స్పష్టంగా తెలుస్తోంది. ఎన్డీఏ కూట మి చాప కింద నీరులా ప్రచారంలో దూ సుకుపోతున్నది.నితీశ్ ఆశలు అన్నీ కూడా జేఎంఎం కలయిక బెడిసికొట్టి కలిసి వస్తుందనే ఆశాభావంతో ఎదురు చూస్తున్నది. అయితే బీహార్ ఎన్నికల్లో మహా కూ టమి నుంచి జేఎంఎం పార్టీ బయటికి వచ్చినట్లు ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. రాష్ట్రంలో విద్యకు సరైన ప్రాధాన్యం కల్పించక పోవ డం వల్లనే సామాజిక స్పృహ లేక ఈ పరిస్థితి తలెత్తిందని అభిప్రాయపడ్డారు.లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీ దేవి నేతృత్వంలోని ఆర్జేడీ దుష్పరిపాలన తర్వా త రాష్ట్రం ఎదుర్కొన్న గందరగోళం నుంచి బీహార్‌ను బయటకు తీసుకురావడంలో ప్రస్తుత సీఎం నితీశ్ కుమార్ విఫలమయ్యారు. బీహార్ ఆర్థిక వ్యవస్థ స్తబ్దంగా ఉందని, క్షీణించిందని ఆర్థికవేత్తలు వాదిస్తున్నారు. బీహార్ ఎన్ఎస్‌డీపీ ఇప్పటికీ జాతీయ సగటులో మూడింట ఒక వంతు పడిపోయింది.నితీశ్ కుమార్ ప్రభుత్వం 12 లక్షల ఉద్యోగాలను సృష్టిస్తామని ప్రకటించినప్పటికీ 2023లో పట్టణ ప్రాం తాల్లో రాష్ట్ర నిరుద్యోగిత రేటు 10.2 శాతం గా ఉంటే.. గ్రామీణ నిరుద్యోగం దాదాపు 7.8 శాతంగా ఉంది. ఇది జాతీయ సగటు కంటే చాలా ఎక్కువ. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ను మెరుగుపరచడంలో, ఉద్యోగాలను సృష్టించడంలో, పెట్టుబడులను తీసుకురావడంలో బీహార్‌లో కుంటుపడుతున్న పేద రికాన్ని అంతం చేయడంలో ఆయన పూర్తి గా విఫలమయ్యారు.పాలనలో బీహారీలు రాష్ట్రంలో జీవనాధార రాబడిని ఇచ్చే వ్య వసాయానికి తిరిగి వెళ్లారు. లక్షలాది మం ది కార్మికులు వివిధ రాష్ట్రాల్లో వలసలు వెళ్లి పొట్ట గడుపుకుంటున్నారు. పారిశ్రామిక అభివృద్ధి నితీష్ కుమార్ అతిపెద్ద వైఫల్యాల్లో ఒకటి. అనేక పెట్టుబడి శిఖరా గ్ర సమావేశాలు, విధాన సవరణలు ఉన్నప్పటికీ, బీహార్ పారిశ్రామికంగా వెనుకబ డిన రాష్ట్రంగా మిగిలిపోయింది.'బీహార్‌లో గ్రామీణ జనాభా విద్యా స్థాయి చా లా తక్కువ, జనాభాలో 14.71 శాతం మం ది మాత్రమే 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. అందుకే రాజకీయంగా అవగా హన లేమి బీహార్‌లో ఎక్కువగా కనిపిస్తుంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార యాత్ర' లో బీజేపీ, ఆర్ఎస్ఎస్, ఎన్నికల కమిషన్ కలిసి ఓట్ల చోరీకి పాల్పడుతున్నాయని ఆధారాలతో బయటపెట్టారు. మరోవైపు ఆర్జేడీ 143 మంది అభ్యర్థులను ప్రకటించి ప్రచారంలో దూ సుకుపోతుంది.కాంగ్రెస్ 55 సీట్లతో సర్దుకొని మిగతా సీట్లు మిత్రులకు కేటాయిం చడం జరిగింది. కానీ కొన్ని సీట్లలో స్నేహపూర్వక పోటీ మళ్లీ అధికార పార్టీకి ఎక్కడ కలిసి వస్తుందోనని కాంగ్రెస్ జాగ్రత్త వహిస్తుంది. కాగా ప్రస్తుత సీఎం నితీశ్ కుమా ర్‌కు ఈ ఎన్నికల్లో గడ్డు పరిస్థితి ఉండే అవకాశం ఉందని ప్రీ పోల్ సర్వేలు పేర్కొంటు న్నాయి.బీహార్ ఫలితాలు కాంగ్రెస్‌కు జీవన్మరణ సమస్యగా మారింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే, ఇండియా కూ టముల మధ్య హోరాహోరీ పోరు కొనసాగుతోంది. అదే సమయంలో ప్రశాంత్ కిషోర్ 'జన్ సురాజ్' పార్టీ ఈ రెండు కూ టములకు పోటీ ఇచ్చేందుకు ప్రయత్నిస్తోంది. జేడీయూ ఓటు బ్యాంకు చీల్చే ప్రయత్నం జరుగుతుంది. ఈ నేప థ్యంలో బీహార్ ఎన్నికల ఫలితాలు ఏ మ లుపు తిరుగుతాయనేది ఎవరూ చెప్పలేని పరిస్థితి ఏర్పడింది.

# విస్తరణం... కేబినెట్‌లో ఎర్త్.. బెర్త్..

**విజయవాడ-సూర్య వాస్తవం, అక్టోబరు 23:** ఆంధ్రప్రదేశ్ లో మంత్రి వర్గ విస్తరణకు సమయం దగ్గరపడినట్లుంది. ఇప్పటికే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు పదహారు నెలలు గడిచింది. అంటే మరో ఆరు నెలలు గడిస్తే రెండేళ్లు పూర్తవుతుంది. అయితే మంత్రి వర్గ విస్తరణ ఖచ్చితంగా ఉంటుందని పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. ప్రస్తుతం ఉన్న మంత్రుల్లో అందరూ కొత్త వారే కావడంతో పాటు విపక్షానికి సరైన కౌంటర్ ఇవ్వడంలోనూ విఫలమవుతున్నారు. కొందరి మంత్రుల్లో సబ్జెక్ట్ పై అవగాహన కూడా లేదు. అనేక వివాదాలు ఈ పదహారు నెలల్లోనే చుట్టుముట్టాయి. చంద్రబాబు నాయుడు అంతా తాను ఒక్కడే అయి వ్యవహరించాల్సి వస్తుంది. జిల్లాలో కూటమి నేతల మధ్య తలెత్తిన విభేదాలను కూడా పరిష్కరించలేని పరిస్థితుల్లో ఉన్నారన్న అభిప్రాయంలో చంద్రబాబు ఉన్నారు.స్థానిక వ్యాపారాలు ప్రస్తుతం కూటమి ప్రభుత్వానికి పాజిటివ్ వేవ్స్ ఉన్నాయని చంద్రబాబు బలంగా నమ్ముతున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం అందుతుండటంతో పాటు పెట్టుబడులు కూడా వస్తుండటంతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. నిధుల కొరత ఉన్నా ఏ మాత్రం చెప్పింది చెప్పినట్లు లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. అయినా మంత్రులు దానిని పెద్దగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమయ్యారన్న అభిప్రాయంతో చంద్రబాబు ఉన్నారు. జిల్లాలను పర్యటించడంతో పాటు అక్కడ కూటమి నేతల మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించడంలోనూ మంత్రులు వైఫల్యం చెందుతున్నారన్న బలమైన అభిప్రాయం చంద్రబాబులో ఏర్పడింది. అందుకే వచ్చే ఏడాదిలో మంత్రి వర్గ విస్తరణ చేపట్టాలని భావిస్తున్నట్లు తెలిసింది ఇప్పటికే మంత్రి వర్గ సమావేశాల్లో పలుమార్లు చంద్రబాబు నాయుడు మంత్రులను హెచ్చరించారు. అయినా కొందరిలో మార్పు రాకపోవడాన్ని గమనించారు. మంత్రులకు ఫైళ్ల క్లియరెన్స్ లోనూ, పనితీరులోనూ మార్కులు కూడా ఇచ్చారు. కానీ మంత్రుల్లో మార్పు కనిపించకపోవడంతో ఇక సమయం చాలని, ఎన్నికల టీంను సిద్ధం చేసుకోవాలని చంద్రబాబు సిద్ధమయినట్లు సమాచారం. ప్రస్తుతం మంత్రివర్గంలో ఒక పోస్టు ఖాళీగా ఉంది. జనసేనకు చెందిన ముగ్గురు మంత్రులున్నారు. బీజేపీకి చెందని ఒక మంత్రి ఉన్నారు. వాటితో సంబంధం లేకుండా మంత్రివర్గంలో పెద్దయెత్తున ప్రక్షాళన చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఈ సారి మాత్రం ఎన్నికల టీం కావడంతో సీనియర్లకు అవకాశం కల్పించే అవకాశాలే ఎక్కువ కనిపిస్తున్నాయి. దీంతో ప్రస్తుతం ఉన్న మంత్రుల్లో కొంత ఆందోళన బయలుదేరింది. ఎవరు ఉంటారో.. ఎవరికి ఊస్టింగ్ అనేది అన్న చర్చ జరుగుతుంది. ఇన్ -అవుట్ లపై కూడా పార్టీలో పెద్దయెత్తున ప్రచారం అయితే ఉంది. ప్రస్తుతం క్యాబినెట్లో మంది మంత్రులు ఉన్నారు. అందులో జనసేనకు చెందిన ముగ్గురు, బిజెపి నుంచి ఒకరు, టిడిపి నుంచి 19 మంది ఉన్నారు. ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. రాజ్యసభ పదవుల సర్దుబాటులో భాగంగా మెగా బ్రదర్ నాగబాబు కు అవకాశం చిక్కలేదు. దీంతో ఆయనను మంత్రివర్గంలోకి తీసుకుంటామని చంద్రబాబు ప్రకటించారు. అందుకు తగ్గట్టుగానే ఆయనను ఎమ్మెల్సీ చేశారు. త్వరలో మంత్రి పదవిలోకి తీసుకుంటారని ప్రచారం నడిచింది. కానీ మంత్రివర్గ విస్తరణ వరకు ఆయన వేచి ఉండక తప్పదు. ఎందుకంటే నాగబాబుకు ఇవ్వాలనుకుంటే ఒక మంత్రి పదవి ఖాళీ ఉంది. కానీ అలా చేయలేదు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో సంతృప్తి కనిపిస్తోంది. పాజిటివ్ వేవ్స్ సైతం ఉన్నాయని సర్వేల్లో తేలుతోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం అందుతుండడంతో పెద్ద ఎత్తున రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి. మరోవైపు సంక్షేమ పథకాలు కూడా అమలవుతున్నాయి. వైసిపి హయాంలో కేవలం సంక్షేమ పథకాలను మాత్రమే అమలు చేసేవారు. ఇప్పుడు సంక్షేమంతో పాటు అభివృద్ధిపై కూడా దృష్టి పెట్టింది కూటమి. అయితే ఇది ప్రభుత్వం పై సానుకూలంగా మారుతోంది. కానీ దీనిపై మంత్రులు ప్రచారం చేసుకోలేకపోతున్నారన్న విమర్శ ఉంది. పనితీరులో వెనుకబడి పోతున్నారన్న ప్రచారం ఉంది. అందుకే మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న టాక్ నడుస్తోంది. చంద్రబాబుఅనవసరంగా తేనె తుట్టను కదులుస్తారా? అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. మంత్రి పదవుల కోసం కూటమిలోనే చాలామంది నేతలు ఎదురుచూ స్తున్నారు. అందులో సీనియర్లు సైతం ఉన్నారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు అటువంటి వారి జాబితా పదుల సంఖ్యలో ఉంది. ఇప్పుడు అనవసరంగా కెలికి మంత్రి పదవులు భర్తీ చేస్తారా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. అయితే కచ్చితంగా ప్రజలనుంచి సంతృప్తి స్థాయి ఉండడంతో.. పూర్తిగా ఎన్నికలను ఉద్దేశించి.. కొత్త టీం రంగంలోకి వస్తుందని ప్రచారం జరుగుతోం ది. సీనియర్లతో పాటు జూనియర్లకు సైతం మంత్రివర్గంలో స్థానం ఉంటుందని కొత్త టాక్ అయితే తెరపైకి వచ్చింది. అందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.

# వర్మ షిఫ్టింగ్ తప్పదా




**కాకినాడ-సూర్య వాస్తవం, అక్టోబరు 23:**
పిఠాపురం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్.ఎన్. వర్మ రాజకీయ ప్రస్థానం ఎటూ అర్థం కాకుండా ఉంది. జనసేనాని పవన్ కల్యాణ్ కోసం తన స్థానాన్ని త్యాగం చేసిన వర్మకు ఇచ్చే ప్రాధాన్యత ఇదేనా? అన్న ప్రశ్న వర్మ వర్గీయుల నుంచి వినపడుతుంది. పిఠాపురం నియోజకవర్గాన్ని పవన్ కల్యాణ్ దాదాపు ఫిక్స్ చేసుకున్నట్లే కనపడుతుంది. పిఠాపురం నియోజకవర్గాన్ని పవన్ వదలిపెట్టే అవకాశం ఎంత మాత్రం లేదు. ఎందుకంటే పవన్ తన అడ్డాగా నియోజకవర్గాన్ని మార్చుకుంటున్నారు. నిజానికి పవన్ కల్యాణ్ ఎన్నికయిన తర్వాత ఈ నియోజకవర్గానికి కొంత ఇమేజ్ ఏర్పడింది. అక్కడ భూముల ధరలు కూడా పెరిగాయి. అదేసమయంలో అక్కడ ఓటు బ్యాంకు కూడా పవన్ అక్కడే ఫిక్స్ అయ్యేలా చేసేటట్లే కనపడుతుంది. మరి మాజీ ఎమ్మెల్యే వర్మ పరిస్థితి ఏంటన్నది మాత్రం ఎటూ తేలకుండా ఉంది. వర్మ పిఠాపురం నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన నేత కావడంతో పాటు టీడీపీలో కూడా కీలకమైన నేత. 2024 ఎన్నికలకు ముందు పవన్ కల్యాణ్ కోసం త్యాగం చేసినందుకు వర్మకు ఎమ్మెల్సీ పదవి ఇస్తానని అప్పుడే పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. కూటమి ధర్మంతో పాటు జగన్ ను ఓడించాలన్న లక్ష్యంతో వర్మ కూడా పవన్ కల్యాణ్ విజయానికి కృషి చేశారు. అంతవరకూ బాగానే ఉంది కానీ, కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత మాత్రం పిఠాపురం నియోజకవర్గంలో టీడీపీ, జనసేన స్థానిక నేతల మధ్య మాత్రం సఖ్యత లేదు. టీడీపీ నేతలను కట్టడి చేశామని చెప్పినప్పటికీ వర్మకు ఎలాంటి పదవి రాకపోవడం కొంత అసంతృప్తి వర్మ అనుచరుల్లో ఉంది.ఇక ఇటీవల మంత్రి నారాయణ చేసిన వ్యాఖ్యలపై కూడా వర్మ అనుచరులు గరంగరంగా ఉన్నారట. నారాయణ తాను ఆ మాట అనలేదని సర్ది చెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వర్మను జీరో చేశామని టీడీపీ చెప్పడం వెనక ఇక భవిష్యత్ లో ఏ పదవి దక్కదని చెప్పకనే చెప్పినట్లయిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. వర్మకు అక్కడ ఎమ్మెల్సీ పదవో మరే పదవి ఇచ్చినా పిఠాపురం నియోజకవర్గంలో మరో పవర్ సెంటర్ ఏర్పడుతుందని, అప్పుడు పవన్ కల్యాణ్ కు, తమకు గ్యాప్ ఏర్పడే అవకాశముందని పార్టీ నాయకత్వం వర్మకు భవిష్యత్ లోనూ ఏ పదవి దక్కే అవకాశముండకపోవచ్చని అంటున్నారు. మొత్తం మీద ఈ టర్మ్ లో మాత్రం వర్మ మాజీ ఎమ్మెల్యేగానే మిగిలిపోక తప్పదంటున్నారు.

# పాపం.. మాధవీలత...

**హైదరాబాద్-సూర్య వాస్తవం, అక్టోబరు 23:**
గత ఏడాది జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలో ప్రధానంగా మీడియాలో హైదరాబాద్ నుంచి పోటీ చేసిన మాధవి లత గురించి చర్చ జరిగింది. హైదరాబాద్ సిట్టింగ్ ఎంపీ ఓవైసీ మీద ఆమె పోటీ చేశారు. బిజెపి అభ్యర్థిగా వినూత్నమైన విధానంలో ప్రచారం చేశారు. పైగా మాధవి లతకు సొంతంగా ఒక ఆసుపత్రి కూడా ఉంది. సమాజంలో పలుకుబడి కూడా విపరీతంగా ఉంది. అటువంటి మహిళను హైదరాబాద్ ఓటర్లు గెలిపించుకుంటారని అందరూ అనుకున్నారు. స్వయంగా హోంశాఖ మంత్రి అమిత్ షాను కూడా మాధవి లత గురించి ప్రస్తావించారు. వాస్తవానికి ఎన్నికల్లో ఫలితం బిజెపికి అనుకూలంగా వస్తుందనుకుంటే.. మాధవి లత ఊహించని విధంగా హైదరాబాద్ ఓటర్లు తీర్పు ఇచ్చారు. దీంతో ఆమె ఒక్కసారిగా షాక్ అయ్యారు.ఓటమి తర్వాత కొంతకాలం పాటు ఆమె పెద్దగా కనిపించలేదు. ఇటీవల కాలంలో తన ఆసుపత్రిలో తగ్గించిన ఫీజుల గురించి ఆమె ఒక వీడియోలో మాట్లాడారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ శాసనసభకు ఉప ఎన్నికలు వచ్చిన నేపథ్యంలో బిజెపి అభ్యర్థి దీపక్ రెడ్డి తరఫున ఆమె ప్రచారం చేస్తున్నారు. ఓటర్లను వెళ్లి నేరుగా కలుస్తున్నారు. ఈ క్రమంలో బిజెపికి ఓటు వేయాలని.. హైదరాబాద్ నగర రూపురేఖలు బిజెపి ద్వారానే మారుతాయి అని ఓటర్లను కోరుతున్నారు. ఆమె రాజకీయ నాయకురాలు కాబట్టి.. పైగా బీజేపీలో ఉన్నారు కాబట్టి ఎన్నికల్లో అలా ప్రచారం చేయడం సర్వసాధారణం. అయితే మాధవి లత సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటారు. మీడియాలో కూడా ప్రముఖంగా కనిపిస్తారు కాబట్టి.. ఆమె గురించి సహజంగానే ప్రజల్లో ఆసక్తి ఉంటుంది. పైగా స్వయంగా ఆమె ప్రచారం చేస్తున్న నేపథ్యంలో ప్రజలు ఆమెతో మాట్లాడేందుకు ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ఆమెను కొంతమంది ఓటర్లు టార్గెట్ చేయడమే ఇక్కడ అసలైన విషాదం.మాధవి లత ప్రచారానికి వెళ్తున్న సమయంలో జూబ్లీహిల్స్ ఓటర్లు ఆమెను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. మోడీ మా ఖాతాలో డబ్బులు వేస్తానని చెప్పారని.. కానీ ఇంతవరకు వేయలేదని ఓటర్లు ఆమెను ప్రశ్నిస్తే.. వివిధ పథకాల ద్వారా మీ ఖాతాలలో డబ్బులు జమ అవుతున్నాయి కదా అని మాధవి లత సమాధానం చెప్పారు. అయితే ఆ పథకాలు తమదాకా రావడంలేదని ఓటర్లు అన్నారు. క్రితం ఎన్నికల్లో మీకే ఓటు వేశామని మెజారిటీ ఓటర్లు మాధవి లతతో చెప్పారు. దానికి ఆమె ఏ గుర్తుకు ఓటు వేశారని అడిగితే.. కారు గుర్తు అని చెప్పారు. కారు గుర్తు తమది కాదని.. తమది కమలం అని చెబితే.. ఏ గుర్తుకు ఓటు వేసినా పెద్దగా ప్రయోజనం లేదని ఓటర్లు పెదవి విరిచారు. కేటీఆర్, రేవంత్ రెడ్డి అభివృద్ధి చేశారని.. మీరు ఏం చేస్తారో చెబితే ఓటు వేస్తామని ప్రజలు మాధవి లతను ప్రశ్నించారు. దానికి ఆమె ఆలోచించుకుని చెబుతామని అన్నారు. అలాంటప్పుడు మీరు మా వద్దకు ఎందుకు వచ్చారని కొంతమంది ఓటర్లు ప్రశ్నించారు. దీంతో ఆమె వారి ప్రశ్నలకు సమాధానం చెప్పలేక.. వేగంగా వచ్చేశారు.

# పవన్ వర్సెస్ ఆర్ఆర్ఆర్

**భీమవరం-సూర్య వాస్తవం, అక్టోబరు 23:** ఏపీలోఒక అంశం హాట్ టాపిక్ అవుతోంది. నిన్న రోజంతా భీమవరం డిఎస్పి జయ సూర్య వార్తల్లో నిలిచారు. ఆయన విషయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించడం ఈ ప్రచారానికి కారణం. కూటమినేతల పేర్లు చెప్పుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారంటూ డీఎస్పీ జయ సూర్య పై అనేక రకాల ఫిర్యాదులు వచ్చాయి. భీమవరం పరిధిలో పేకాట శిబిరాలకు అండగా నిలుస్తున్నారని.. సివిల్ కేసుల్లో తల దూర్చుతున్నారని ఆయనపై వచ్చిన ఆరోపణలపై నివేదిక ఇవ్వాలని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ ని ఆదేశించారు డిప్యూటీ సీఎం. ఇదే విషయాన్ని హోం శాఖ మంత్రితో పాటు బిజెపి కార్యాలయానికి సైతం సమాచారం అందించాలని పవన్ డిప్యూటీ కార్యాలయ అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. అప్పటినుంచి ఇది హాట్ టాపిక్ గా మారింది. అయితే తాజాగా ఈ అంశంపై మాట్లాడారు ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణం రాజు.గన్నవరం డిఎస్పీగా ఉండేవారు జయసూర్య. అప్పట్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల విధేయత ప్రదర్శించే వారని ఆయన పై ఆరోపణలు ఉన్నాయి. ఓ కూటమి ఎమ్మెల్యే మద్దతుతో ఆయన భీమవరం లో పోస్టింగ్ ఇప్పించుకున్నారని కూడా టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం ఆ డీఎస్పీని ఓ కూటమి ఎమ్మెల్యే అండదండగా నిలుస్తున్నారని ఒక టాక్ అయితే ఉంది. సరిగ్గా ఇదే సమయంలో రఘురామకృష్ణంరాజు స్పందించడం గమనార్హం. మరోవైపు పవన్ కళ్యాణ్ ఫిర్యాదుతో సీఎం చంద్రబాబు సైతం ఈ విషయాన్ని సీరియస్గా తీసుకున్నారు. దీనిపై నివేదిక ఇవ్వాలని డిజిపి హరీష్ కుమార్ గుప్తాను ఆదేశించారు.

మరోవైపు హోం మంత్రిత్వ శాఖ విషయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జోక్యం ఏమిటి అన్న ప్రశ్న వస్తోంది. ఆయన కేవలం హోదా ప్రకారమే డిప్యూటీ సీఎం కానీ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయాలు ఫైనల్ అని.. మరి పవన్ కళ్యాణ్ ఎలా స్పందిస్తున్నారని విలేకరులు హోంమంత్రి వంగలపూడి అనితను ప్రశ్నించారు. దీనిపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మాది ఎన్డీఏ ప్రభుత్వమని.. అంతా సమాచారం తమ వద్ద ఉందని.. శాఖల మధ్య సమన్వయం కొనసాగుతోందని చెప్పారు.తాజాగా దీనిపై స్పందించారు ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు.
భీమవరం డిఎస్పీకి మంచి ట్రాక్ రికార్డు ఉందన్నారు. తనకున్న సమాచారం ప్రకారం జిల్లాలో పేకాట పై ఆయన నిఘా పుట్టారని.. అందుకే ఆయనపై అభియోగాలు వస్తున్నాయని అనుకుంటున్నాట్లు తెలిపారు. తన నియోజకవర్గం నుండి పరిధిలో ఎలాంటి పేకాట స్థావరాలు లేవని..
జూదం పై కూటమి ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతోందని తెలిపారు. తద్వారా రఘురామకృష్ణం రాజు భీమవరం డిఎస్పి కి క్లీన్ చీట్ ఇచ్చినట్లు అయింది. ఈ పరిణామం ఎలాంటి పరిస్థితులకు దారితీస్తుందో చూడాలి.

# సిజి ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్







సూర్య వాస్తవం తనకల్లు అక్టోబర్ 23

శ్రీ సత్య సాయి జిల్లా మండల పరిధిలోని సిజి ప్రాజెక్ట్ పూర్తిగ నిండడంతో గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేసిన కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్, సి జి ప్రాజెక్ట్ వర్షపు నీరు పరవాళ్ళు తొక్కుతున్నది పూజా కార్యక్రమం చేసిజల హారతి ఇవ్వడం జరిగినది రైతులకు కాలువల ద్వారా బలు సాగు చేయడానికి నీరు పుష్కలంగా ఈ కార్యక్రమంలో మండల కన్వీర్ రెడ్డి శేఖర్ రెడ్డి , మహిళా అధ్యక్షురాలు తోట సరోజమ్మ, మహిళా విభాగం శోభ, క్లస్టర్ ఇంచార్జ్ పీజీ మల్లికార్జున, తెలుగు ఉపాధ్యక్షులు కావడి ప్రవీణ్ కుమార్, తవలం ఎంపీటీసీ రమణ ,హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణ, మాజీ ఎంపీపీ హరి నాయక్ మల్లెపూల రవి, ప్రతాప్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మహబూబ్ బాషా, రెడ్డి ఖాన్ మరియు తనకల్లు మండల తెదేపన్న కార్యకర్తలు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వ్యవసాయ మార్కెట్ అభివృద్ధే మా లక్ష్యం

## మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి–సూర్య వాస్తవం, అక్టోబర్ 23:

రైతుల సంక్షేమాన్ని కాపాడటం, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించడం, రైతులు దోపిడీకి గురికాకుండా చూడటం కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ అనుపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.

గురువారం తెలుగుదేశం పార్టీ రాయచోటి పట్టణ అధ్యక్షుడు బోనుమల ఖాదర్ వలీ తో కలిసి మార్కెట్ యార్డ్ లో ఉన్న రూముల తోపాటు ప్రాంగణమంతాపరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో వ్యవసాయ మార్కెట్ వ్యవస్థ అంతా పూర్తిగా దెబ్బతినిందని, రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని చెప్పారు. రాష్ట్ర మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి సలహాలతో సూచనలతో యార్డును అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను రైతులకు చేరవేయడం వంటి కార్యక్రమాలు ఉంటాయని ఆయన చెప్పారు. రైతులకు సరైన ధర లభించేలా చూడటం మరియు వారు మధ్యవర్తుల దోపిడీకి గురికాకుండా రక్షించడం. మార్కెటింగ్ వ్యవసాయ ఉత్పత్తులు మరియు పశు వుల మార్కెటింగ్‌ను నియంత్రించడం మరియు సమర్థవంతంగా నిర్వహించడం. యార్డు అభివృద్ధి మార్కెట్ యార్డుల నిర్వహణ మరియు అభివృద్ధిని పర్యవేక్షించడం. ప్రభుత్వ విధానాల అమలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను రైతులకు అందేలా చూడటం. ఆదాయ లక్ష్యాలు,మార్కెట్ కమిటీలకు నిర్దిష్ట ఆదాయ లక్ష్యాలను నిర్దేశించి, వాటిని సాధించడానికి కృషి చేయడం. జరుగుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయగిరి మస్తాన్, టిడిపి పట్టణ అధ్యక్షుడు బోనుమల ఖాదర్ వల్లి, కొట్టె చలపతి, పాల కొండ్రాయుడు, మన్సూర్,దుర్గా ,బాలు తదితరులు పాల్గొన్నారు.

## గోరంట్ల ఉర్దూ ఉన్నత పాఠశాలలో

# ఘనంగా ఉర్దూ ఉత్సవాలు

గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 23:

గోరంట్ల పట్టణం లోని జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉర్దూ ఉత్సవాలు నిర్వహించారు, గత రెండు రోజుల నుంచి జరుగుతున్న ఉర్దూ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా జిల్లా ఉర్దూ అకాడమిక్ మానిటర్ ఆఫీసర్ అయిన అబ్దుల్ మాలిక్ హాజరయ్యారు,విద్యతోనే భవిష్యత్తు ఉంటుందని , ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో చదివితే ఉన్నత





శిఖరాలకు అధిరోహించవచ్చున్నారు, విద్యార్థులకు చదువు లేకపోతే జీవితం శూన్యమని చదివే జీవితమని ఆయన తెలియజేశారు, ఈ కార్యక్రమంలో రూట స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ అయినా ఫైరోజ్ అహ్మద్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు ,ఇందులో ఉర్దూ భాషా ప్రాముఖ్యత మరియు మహమ్మద్ ప్రవక్త యొక్క గొప్పతనం మహమ్మద్ ప్రవక్త యొక్క గొప్పతనాన్ని పిల్లలతో సెమినార్ ను ఏర్పాటు చేశారు, ఎస్సే రైటింగ్ మరియు, క్విజ్ క్విజ్ మరియు పోటీలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఉర్దూ హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు,ఈ బహుమతులను ఎమ్మెస్ ట్రేడర్స్ అధినేత అయినటువంటి మహబూబ్ బాషా తరపున బహుమతులను అందజేశారు,ఈ కార్యక్రమంలో సిఎంసి కమిటీ చైర్మన్ అయినా అయిషా ,మాజీ కో ఆప్షన్ మెంబర్,మైనారిటీ నాయకులు షేక్ అజ్మతుల్లా, షఫీ ఉల్లా మౌలానా, తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది ప్రతిభా భారతి, మసివుల్లా, ఆరిఫ్ అలీ, యాకుబ్, సుగుణమ్మ, రుబీనా, మరియు పిడి రవీంద్ర నాయక్, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం అయినటువంటి నజరుల్లా,విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గా దేవా నరసింహులు యాదవ్



గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 23:

అఖిల భారతీయ యాదవ మహాసభ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా పెనుకొండ నియోజక వర్గం లోని గోరంట్ల మండలం ఏం. కొత్తపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు, యాదవ సంఘం నాయకులు దేవా నరసింహులు యాదవ్ (దేవా నరసింహప్ప)ను నియమిస్తూ...అఖిల భారతీయ యాదవ మహాసభ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లక వెంగళరావు యాదవ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు ,ఈ సందర్భంగా గత 15 సంవత్సరాలుగా అఖిల భారతీయ యాదవ మహాసభకు సహాయ సహకారాలుఅందించడంతో పాటు యాదవ హక్కుల కోసం పనిచేశారని జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి లోను అనేక యాదవ సమస్యలపై పని చేస్తూ, సంఘం పటిష్టత పరుస్తూ, పలు కార్యక్రమాలను నిర్వ హించడం జరిగిందన్నారు, రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి యాదవ సంఘం నిర్మాణం మరింత పటిష్ట పరిచి కులస్తుల అభివృద్ధి కోసం వారి ఐక్యతను పెంపొందించాలని, అఖిల భారతీయ యాదవ మహాసభ అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు, ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేయడం పట్ల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లాగా వెంగళరావు యాదవ్ తో పాటు జిల్లా అధ్యక్షులు జిల్లా కమిటీ సభ్యులకు, రాష్ట్ర యాదవ్ కమిటీ సభ్యులకు, కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రి ఎస్ సవితమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు డైరీల పంపిణీ కార్యక్రమం

**- మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, ఎంపీడీవో కమలా బాయి చేతుల మీదుగా పంపిణీ**



గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 23:

రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి సవితమ్మ సమకూర్చిన డైరీల వల్ల విద్యార్థుల్లో విజ్ఞానం పెరుగుతుందని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, మండల ఎంపీడీవో కమలా బాయిలు తెలిపారు,ఈ సందర్భంగా పాలసముద్రం జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో గురువారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి 8, 9, 10 తరగతి తరగతుల విద్యార్థులకు ఉచితంగా మంత్రి సమితమ్మ ఆధ్వర్యం లో కూటమి



నాయకులు అధికారులు విద్యార్థులకు అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెనుగొండ నియోజకవర్గం లోని ఐదు మండలాల్లో గల అన్ని ప్రభుత్వ హైస్కూలలో డైరీలు మంత్రి ఆదేశాల మేరకు అందజేస్తున్నామని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పాల సముద్రం సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర, మాజీ సర్పంచ్ నరేష్, మండల టీడీపీ నాయకులు నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్, బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, బొట్టు శ్రీనివాసులు,ఎంఈఓ జాన్ రెడ్డప్ప, స్థానిక నాయకులు మనోహర్, హరీష్ రెడ్డి, మూర్తి, కట్టుబడి అంజి, ఆదినారాయణ, సుబహాన్, శంకర్ ,ఉపాధ్యాయ సిబ్బంది అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో భూమాత రక్షణ, ప్రధాన మంత్రి ధన ధాన్య కృషి యోజన పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలి


**- రసాయనికి వినియోగం అధికంగా ఉన్న గ్రామాలను గుర్తించి,ఎరువుల వినియోగాన్ని కట్టడి చేయాలి ప్రకృతి సేద్యం పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి - జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్**



పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 23:

జిల్లాలో భూమాత రక్షణ మరియు ప్రధాన మంత్రి ధన ధాన్య కృషి యోజన పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

గురువారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశపు హాలులో భూమాత రక్షణ కార్యక్రమం మరియు ప్రధాన మంత్రి ధన ధాన్య కృషి యోజన పథకము (పి ఎం డి డి కే వై) అమలుపై కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి కమిటీ సమావేశము నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రకృతి సేద్యం విభాగాన్ని కూడా కమిటీలో చేర్చి ప్రకృతి సేద్యం పద్ధతులను రైతులకు వివరించే ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. గ్రామ, మండల, డివిజన్ స్థాయి కమిటీలను వీలైనంత త్వరగా ఏర్పాటు చేసుకొని సమావేశాలను ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని 100 గ్రామాలలో ఎక్కడ రసాయనిక ఎరువుల వినియోగం అధికంగా ఉందో గుర్తించి.. సరైన పద్ధతులు, సలహాలు రైతులకు సూచించి అధిక ఎరువుల వినియోగాన్ని కట్టడి చేయాలని చెప్పారు. జిల్లా పరిషత్, జిల్లా సహకార, పోలీసు శాఖల అధికారులు సమన్వయం చేసుకొని పక్కా ప్రణాళిక ద్వారా కార్యాచరణను అమలు పరచాలని చెప్పారు. అలాగే రాష్ట్ర సరిహద్దులలో నిఘా పెంచుతూ అక్రమ ఎరువుల రవాణ జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధాన మంత్రి ధన ధాన్య కృషి యోజన పథకము అమలుపై సంబందిత



శాఖల వారు గ్రామ, మండల మరియు జిల్లా స్థాయిలలో పథకము అమలు పై 5 సంవత్సరాలకు గాను ముదస్తుగా ప్రణాళిక రూపొందించాలన్నారు. పంటల వారిగా ఎరువుల మోతాదును సూచించి రైతులతో అమలు చేసే విధంగా చూడాలని వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తను ఆదేశించారు. జిల్లాలో ఎరువులు వినియోగంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఎరువుల కంపెనీ ప్రతినిధులు మరియు డీలర్లు ఎరువులను అధిక ధరలకు అమ్మరాదని, ఎంఆర్పి రేట్లతో ఎరువుల పంపిణి జరిగేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ఎరువుల లావాదేవీలు క్రమం తప్పకుండా రోజువారీగా ఆన్లైన్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు, సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వి. రాము నాయక్ మాట్లాడుతూ... డివిజన్ మరియు గ్రామస్థాయిలో వీలైనంత త్వరగా సమావేశాలు ఏర్పాటు చేసి రైతులనుంచి వచ్చే అభిప్రాయాలను తీసుకొని వెంటనే చర్యలు చేపడతామని కలెక్టరుకు వివరించారు, ఈ సమావేశంలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, పోలీసు, సహకార కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ సద్వినియోగం చేసుకోండి.

## బి మద్యం వినియోగదారులకు ఎమ్మెల్యే కాలవ సూచన.



కనేకల్ సూర్య వాస్తవం అక్టోబర్ 23 :
నకిలీ మద్యాన్ని నిరోధించడంలో కూటమి ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న నాణ్యమైన మద్యాన్ని వినియోగదారులకు అందించాలనే ఉద్దేశంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వినియోగిస్తోందన్నారు. కనేకల్లు మండల కేంద్రంలో ఎక్సైజ్ అధికారులతో కలిసి గురువారం ఆయన ఓ మద్యం దుకాణంలో "ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్" పనితీరు గురించి క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా పరిశీలించారు. ఈ యాప్ ప్రయోజనాలను సెల్ ఫోన్ ద్వారా స్కాన్ చేసి ఆయనే పరిశీలించారు. నాణ్యమైన మద్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన ధరకు పొందగలుగుతున్నామా..? లేక అది నకిలీ మద్యమా..? అనే విషయాన్ని ఈ యాప్ ద్వారా వినియోగదారులు తెలుసుకొనే వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ఈ యాప్ ప్రయోజనాల గురించి వివరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని సిద్ధం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన "ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్" ఎవరైనా వాళ్ల సెల్ ఫోన్ లో ఇన్ స్టాల్ చేసుకోవచ్చన్నారు. మద్యం దుకాణానికి వెళ్లి బాటిల్ పై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే... ఆ మద్యం తయారీ సంస్థ.. సరఫరాదారులు..? ఎప్పుడు..? ఎక్కడ..? తయారు చేశారు..? ప్రభుత్వ ధర తదితర వివరాలన్నీ కనిపిస్తాయన్నారు. దాంతో నకిలీ మద్యం విక్రయాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు నాణ్యమైన ప్రభుత్వ మద్యాన్ని నిర్ణయించిన ధరకు వినియోగదారుడు పొందగలిగే వెసులుబాటు లభిస్తుందన్నారు. నకిలీ మద్యం అమ్మకాలను పూర్తిగా నిరోధించడానికి ఈ యాప్ ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. గత ఐదు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో నకిలీ బ్రాండ్ల వేలమంది ప్రాణాలు హరించాయన్నారు. లక్షలాదిమంది మంది ప్రజల ఆరోగ్యాలతో చలగాటం ఆడుకున్న ఆనాటి పాలకులను చూశామని నాటి పరిస్థితిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలవ గుర్తు చేశారు.

# అనంతపురంలో భారీ వాన
# జలమయమైన ఉమ నగర్ కాలనీ

-అనంతపురం క్రైం- సూర్య వాస్తవం, అక్టోబర్ 23:
అనంతపురంలో గురువారం నాడు సాయంత్రం భారీ వర్షం కురిసాయి సాయంత్రం 6.30 నుంచి మొదలైన వాన నగరాన్ని ముంచెత్తుతోంది. రహదారులన్నీ జలమయ మయ్యాయి, చాలా ప్రాంతాల్లోని రహదా రులపై మోకాలి లోతు నీళ్లు పారాయి. దీంతో డ్రైన్లు పొంగి వర్షపు నీరు రోడ్లపై ప్రవహిస్తున్నాయి. వర్షపు నీరుతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఉమా నగర్ లో వర్షపు నీరు చేరి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు.





## గుంతల రోడ్డుకు మంత్రి సవితమ్మ ఆదేశాలతో మరమ్మతులు

# ప్రజల, ప్రయాణికుల హర్షం

గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 23:
గోరంట్ల పట్టణం లోని గంగంపల్లి రోడ్డులో పెద్ద పెద్ద గుంతలు పడి, వర్షం నీరు నిల్వ ఉండటంతో స్కూల్ విద్యార్థులు, వృద్ధులు, ఆటోలు,బైకులు, ఆ రోడ్డులో వెళ్ళడానికి ,చాలా ఇబ్బంది పడుతున్నారు,అధ్వాన్నంగా మారిన రోడ్డు విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పాటు ఈవిషయాన్ని రాష్ట్ర మంత్రి సవితమ్మ దృష్టికి తెలుగుదేశం పార్టీ గోరంట్ల మండల నాయకులు తీసుకెళ్లారు, దీంతో తక్షణమే స్పందించిన మంత్రి సవితమ్మ రోడ్డు సమస్యను తాత్కాలికంగా మట్టి తోలించి మరమ్మతులు చేయించాలని గ్రామ పంచాయతీ అధికారులకు,మండల కూటమి నాయకులకు ఆదేశించారు, దీంతో గ్రామ పంచాయతీ అధికారులు,సిబ్బంది తో పాటు కూటమి నాయకులు అక్కడికి వెళ్లి టిప్పర్ ల ద్వారా మట్టి వేయించి గుంతలు పూడ్చివేశారు,ఈరోడ్డు బాగు చేయించిన మంత్రి సవితమ్మకి స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, కృతజ్ఞతలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల కూటమి నాయకులు మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, పట్టణ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, సర్పంచ్ సరోజ నాగే నాయక్, సీనియర్ అసిస్టెంట్ సంజయ్ కుమార్ నాయక్, మాజీ సర్పంచ్ నరేష్, పాల సముద్రం సింగిల్ విండో చైర్మన్ బెల్లాల చెరువు చంద్ర, మండల నాయకులు నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దేవాంగం శ్రీనివాసులు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమా శంకర్, పచ్చ అశోక్ కుమార్, గిరిధర్ గౌడ్, వార్డు సభ్యులు లక్ష్మీ నాగరాజు, జయరామ్, ఉమర్ ఖాన్, కురుబ మహేంద్ర, మల్లికార్జున, రాజారెడ్డి, నిమ్మల కిష్ట, ప్రతాప్ నాయుడు, శ్రీశైలం శ్రీనివాసులు,త్యాగరాజు, మామిడి కాయల హరి ప్రసాద్, రోహిత్,గంగంపల్లి సుబహన్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.






## చిన్నమండెం నూతన ఎంపీడీవోగా టి సురేష్ బాబు



చిన్నమండెం
సూర్య వాస్తవం అక్టోబర్ 24
చిన్నమండెం మండలం నూతన ఎంపీడీవోగా టి సురేష్ బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాయచోటి యు ఆర్ డి గా పనిచేస్తున్న బదిలీపై ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు చేపట్టారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు పెన్షన్స్ ఇతర సమస్యలు ఉంటే తమ దృష్టికి సమాచారం తెలిపితే వెంటనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు .

## చోరీలు, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించండీ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 23:
ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని ఫిర్యాదు దారుల పట్ల చొరవ చూపుతూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సూచించారు,గురువారం జిల్లాలోని గోరంట్ల పోలీస్ స్టేషన్ నుఆకస్మికంగా తనిఖీ తీశారు,ఈ సందర్భంగా సిఐ బోయ శేఖర్ తో శాంతిభద్రతలు రోడ్డు ప్రమాదాలు పెండింగ్ కేసులు ప్రస్తుతం వివిధ కేసులలో పట్టుబడిన వాహనాల వివరాలు అడిగి తెలుసుకున్నారు, అదేవిధంగా జప్తు చేసిన వాహనాలను వాటి రికార్డులను తెప్పించి, కోర్టుకు సరెండర్ చేసి వేగవంతంగా కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు, అలాగే స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు, దొంగతనాలు, ట్రాఫిక్ పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందినీ సూచనలు చేశారు, అదేవిధంగా బస్టాండ్ సర్కిల్లో స్వయంగా ఎస్ పి సతీష్ కుమార్ ట్రాఫిక్ నియంత్రణపై సీఐ బోయ శేఖర్ మరియు ఎస్ ఐ రామచంద్ర,ఉమాదేవి లకు సిబ్బందికి సూచనలు చేశారు,ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు,మండలంలో మట్కా జూదం, డ్రగ్స్,పై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు.

## సిటిఎం రైల్వే స్టేషన్ లో గుర్తు తెలియని వ్యక్తి మృతి



మదనపల్లె సూర్య వాస్తవం :
అన్నమయ్య జిల్లా, మదనపల్లి మండలం, సీటీఎం రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం2 పై గుర్తుతెలియని వ్యక్తి చనిపోవడం గురువారం వెలుగు చూసింది. అక్కడి రైల్వే అధికారులు గుర్తించి, కదిరి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. హెడ్ కానిస్టేబుల్ మహబూబ్ భాష సీటీఎం రైల్వే స్టేషన్ చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు వారు తెలిపిన వివరాల మేరకు.. సుమారు 55 ఏళ్ళ వయసున్న ఓ గుర్తు తెలియని వ్యక్తి మదనపల్లి మండలం, సిటిఎంలోని రైల్వే స్టేషన్ వాల్మీకిపురం రోడ్డు వైపుకు ఉన్న ప్లాట్ ఫారం-2 పై చనిపోయి ఉండడాన్ని గుర్తించా మన్నారు. చనిపోయిన వ్యక్తి ఎవరనే వివరాలు తెలియలేదని.. తెలిస్తే కదిరి రైల్వే పోలీసులకు ఫోన్ చేయాలని తెలిపారు. మృతదేహానికి పంచినామా నిర్వహించి పోస్టుమార్టం కోసం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించడం జరిగిందని చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## లారీలో మృతదేహం



గుర్తించిన రూరల్ పోలీసులు
అనంతపురం క్రైమ్ -
సూర్య వాస్తవం, అక్టోబర్ 23:
అనంతపుర రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని సి ఆర్ ఐ టి కళాశాల సమీపంలో పెట్రోల్ బంకు వద్ద ఆగి ఉన్న ఓ లారీలో మృతదేహం ఉన్నట్లు గుర్తించిన రూరల్ పోలీసులు నైట్ బీట్ పోలీసులు పెట్రోలింగ్ చేస్తూ ఆగి ఉన్న లారీని పరిశీలించగా అందులో మృత దేహం ఉన్నట్లు అతను డ్రైవర్ కమ్ ఓనర్ అని, తమిళనాడు రాష్ట్రం శంకగిరి తాలూకాకు చెందిన వాడిగా గుర్తించారు.మృతుడి బంధువులతో రూరల్ పోలీసులు మాట్లాడారు.అతనికి అనారోగ్య సమస్యలున్నాయని మృతికి గుండెపోటు కారణమయ్యి ఉంటుందని ప్రాథమిక విచారణలో తెలుసుకున్న పోలీసులు మృతదేహంపై ఎలాంటి గాయాలు ఏవీ లేకపోవడంతో మృతికి కారణాలు స్పష్టం కాలేదు. అయినప్పటికీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని అనంతపురం రూరల్ సి.ఐ శేఖర్ వెల్లడించారు.

## ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ ను ఘనంగా సన్మానించిన ఎంపీపీ కురుగొండ్ల

నాయుడుపేట సూర్య వాస్తవం అక్టోబర్ 23.
నాయుడుపేట ఏఎంసి చైర్మన్, జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ కు నాయుడుపేట ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఘన సన్మానం జరిగింది.నాయుడుపేట ఎఎంసి చైర్మన్ గా నియమితులైన ఉయ్యాల ప్రవీణ్ మొట్ట మొదటిసారి మండల సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి,ఎంపీడీఓ కే సురేష్ బాబు,పలువురు అధికారులు ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ కు శాలువాలు కప్పి,పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



# లక్కీ ట్రావెల్స్ ఏసీ బస్సులో అగ్నిప్రమాదం
## ప్రయాణికులు ప్రాణాలతో బయటపడి ఊపిరి పీల్చుకున్నారు

పెళ్లకూరు, సూర్య వాస్తవం అక్టోబర్ 23 :
నెల్లూరు జిల్లా కేంద్రానికి చెందిన లక్కీ ట్రావెల్స్ సంస్థకు చెందిన ఒక ఏసీ బస్సు గురువారం ఉదయం అగ్నికి ఆహుతైంది. 71వ జాతీయ రహదారిపై పెళ్లకూరు మండలం పెన్నేపల్లి గ్రామ సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.నెల్లూరు నుంచి బెంగళూరుకు వెళ్తున్న లక్కీ ట్రావెల్స్ డబుల్ డెక్కర్ ఏసీ బస్సులో మొత్తం 27 మంది ప్రయాణికులు ఉన్నారు. బస్సు వెళ్తున్న సమయంలో గేర్ బాక్స్ లో సాంకేతిక లోపం రావడంతో డ్రైవర్ బస్సును రోడ్డుపక్కన ఆపారు. ఆ సమయంలో పొగ వాసన రావడంతో ప్రయాణికులు అప్రమత్తమయ్యారు.తక్షణమే వెనుక భాగంలోని ఎమర్జెన్సీ డోర్ తెరిచి బయటకు వచ్చిన కొద్ది సేపటికే బస్సు ముందు భాగంలో మంటలు చెలరేగాయి. కొన్ని క్షణాల్లోనే బస్సు మొత్తాన్ని మంటలు చుట్టేశాయి. దట్టమైన పొగ కమ్ముకోవడంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది.సమాచారం అందుకున్న పెళ్లకూరు ఎస్సై కే. నాగరాజు, తహసీల్దార్ సి.హెచ్. హరికృష్ణ, మరియు అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అదృష్టవశాత్తూ ఎవరికి గాయాలు కాకుండా ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడ్డారు.బస్సులో మంటలు చెలరేగడానికి సాంకేతిక లోపం లేదా షార్ట్ సర్క్యూట్ కారణమని బస్సు డ్రైవర్ ప్రాథమికంగా తెలిపారు. ఈ ఘటనపై పెళ్లకూరు పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ప్రయాణికుల ప్రాణాపాయాన్ని తప్పించుకోవడం నిజంగా దేవుని దయ అని సాక్ష్యులు చెబుతున్నారు. గేర్ బాక్స్ లోపం కలగకపోయి ఉంటే, బస్సు కదులుతున్నప్పుడే మంటలు చెలరేగి ఉండి ఘోర ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నదని పోలీసులు తెలిపారు.





### మాజీ ఏ ఎం సి చైర్మన్ శిరసనంబేటి
### విజయభాస్కర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నేతలు



నాయుడుపేట సూర్య వాస్తవం అక్టోబర్ 23.
సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు,నాయుడుపేట మాజీ ఏఎంసి చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్ రెడ్డి కి తెలుగుదేశం పార్టీ నాయకులు పలుకూరు ముత్యాలయ్య,జువ్వలపాటి మస్తాన్,జి.వి.ఆర్ నాయుడు తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.శిరసనంబేటి విజయభాస్కర్ రెడ్డి జన్మదిన సందర్భంగా వారు గురువారం నాయుడుపేట పట్టణంలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు శిరసనంబేటీ విజయభాస్కర్ రెడ్డికి శాలువాలు కప్పి,పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయభాస్కర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో,ఆనందంగా ఉంటూ, ప్రజా సేవ చేసి ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.


# భారీ వర్షాల అప్రమత్తతపై ప్రజలకు అవగాహన
## ఎంఈఓ మించల శంకరయ్య సూచనలు


పెళ్కూరు, సూర్య వాస్తవం, అక్టోబర్ 23:
తిరుపతి జిల్లా పెళ్కూరు మండలంలోని ఎగువ తాగేలి గ్రామంలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై మండల విద్యాశాఖ అధికారి ఎం. శంకరయ్య అవగాహన కల్పించారు. వర్షాల సమయంలో ప్రజలు అవసరమైన నిత్యవసర వస్తువులు ముందుగానే తెచ్చిపెట్టుకోవాలని, ముఖ్యంగా రాత్రివేళల్లో రాకపోకల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అదేవిధంగా గుడిసెల్లో, పూరి ఇళ్లలో నివసించే వారు భద్రతా దృష్ట్యా సమీప పాఠశాల భవనాలలో తాత్కాలికంగా ఉండటం మంచిదని సలహా ఇచ్చారు. భారీ వర్షాలు కొనసాగిన పక్షంలో ప్రజల కోసం పునరావాస కేంద్రంగా ఎగువ తాగేలి ఎంపీపీ స్కూల్‌ను పరిశీలించారు.అక్కడ త్రాగునీరు, విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, క్యాండిల్స్, టార్చ్‌లైట్లు, మందులు వంటి సదుపాయాలపై సిఎంఆర్‌టి ప్రతినిధి సిహెచ్. బాబు వద్ద వివరాలు తెలుసుకున్నారు. అవసరమైన అన్ని సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని ఆయన ఆదేశించారు.




ఈ సందర్భంగా గ్రామానికి చెందిన యువకులు కార్తీక్, రఘు, క్రాంతి లతో మాట్లాడిన ఎంఈఓ శంకరయ్య, ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందిస్తూ, సహాయక కార్యక్రమాలలో స్వచ్ఛందంగా పాల్గొని గ్రామానికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో సిహెచ్. బాబు, కార్తీక్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# కాలంగి నదిలో విషాదం
## చేపల వేటకు వెళ్లి యువకుడు గల్లంతు
## రాష్ట్ర విపత్తు సిబ్బంది గాలింపు చర్యలు
## కొనసాగిస్తున్న అధికారులు





దొరవారిసత్రం, సూర్య వాస్తవం అక్టోబర్ 23: మండల పరిధిలోని తనియాలి కమ్మకండ్రిగ గ్రామం సమీపంలో గురువారం ఉదయం జరిగిన విషాద ఘటనలో చేపల వేటకు వెళ్లిన వ్యక్తి వరద నీటిలో గల్లంతయ్యాడు. వివరాల్లోకి వెళ్తే పోలిరెడ్డిపాలెం గ్రామ గిరిజన కాలనీకి చెందిన మేకల పోలయ్య (31) గురువారం ఉదయం 10.30 గంటల సమయంలో మరికొందరితో కలిసి చేపల వేటకు కాలంగి నది వద్దకు వెళ్లాడు.చేపలు పట్టే క్రమంలో పోలయ్య జారి నదిలో పడిపోయాడు. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నదిలో నీటి ప్రవాహం తీవ్రంగా ఉండడంతో అతను నీటిలో కొట్టుకుపోయాడు. ఈ ఘటనను గమనించిన తోటి వ్యక్తులు గ్రామస్తులకు, అధికారులకు సమాచారం అందించారు.సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ శైలకుమారి, ఎస్సై అజయ్‌కుమార్ తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. జిల్లా స్థాయి అధికారుల సమాచారం మేరకు విజయవాడ నుంచి రాష్ట్ర విపత్తు నిర్వారణ దళం సిబ్బంది చేరుకొని గాలింపు చర్యలు ప్రారంభించారు.సాయంత్రం వరకు కొనసాగిన గాలింపు చర్యల్లో పోలయ్యకు ఎలాంటి ఆచూకీ దొరకలేదు. అధికారులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గల్లంతైన పోలయ్యకు భార్య, ఒక కుమారుడు ఉన్నారు.

# డిస్కవర్ అనిల్ కుమార్ దాతృత్వం.
## పోలీస్ రక్షక్ స్కూలు విద్యార్థులకు డిజిటల్ స్లేట్స్, నోట్ బుక్స్, పెన్సిల్స్, హ్యాండ్ వాష్ కిట్స్ వితరణ

**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం, అక్టోబర్ 23:** అనంతపురం నగరంలోని పోలీస్ రక్షక్ ప్రైమరీ స్కూలు విద్యార్థులకు డిస్కవర్ అనంతపురం అనిల్, ఏ.జీ.ఎస్ ఫౌండేషన్ ప్రమీలమ్మ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ చేతుల మీదుగా విద్యార్థులకు డిజిటల్ స్లేట్స్, నోట్ బుక్స్, పెన్సిల్స్, హ్యాండ్ వాష్ కిట్స్ వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పిల్లలతో కాసేపు ముచ్చటించి వారి విద్యాభ్యాసం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. డిజిటల్ స్లేట్స్, హ్యాండ్ వాష్ కిట్స్ వల్ల పిల్లలు ఆరోగ్యం చదువు పరంగా ఎంతో ఉపయోగపడతాయని వీటిని అందజేసిన డిస్కవర్ అనంతపురం అనిల్ కుమార్, ఏజీఎస్ ఫౌండేషన్ ప్రమీలమ్మలకు జిల్లా ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.









# ఎస్ బిఐ సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలి
### ఖాతాదారులకుమెరుగైన సేవలు అందిస్తున్నాం
### -ధర్మవరం ఆర్డీవో ఎస్ బి ఐ శాఖ సీఎం క్రెడిట్ వి. సునీల్ కుమార్




గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 23: భారతీయ స్టేట్ బ్యాంక్ సేవలను ఖాతాదారులు రైతులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ బి ఐ శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి మెరుగైన సేవలతో పాటు అన్ని రకాల రుణాలు అందించడం జరుగుతుందని ధర్మవరం ఆర్డీవో స్టేట్ బ్యాంక్ శాఖ సీఎం క్రెడిట్ వి సునీల్ కుమార్ మరియు గోరంట్ల ఎస్బిఐ శాఖ చీఫ్ మేనేజర్ రవిశంకర్ పాండా తెలిపారు, ఈ సందర్భంగా గురువారం గోరంట్ల పట్టణంలోని భారతీయ స్టేట్ బ్యాంక్ శాఖ కార్యాలయం నందు కస్టమర్ రిలేషన్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించి ఎస్బిఐ ద్వారా అందిస్తున్న సబ్సిడీ రుణాలు సేవలు తోపాటు ఖాతాదారులకు సమస్యలు ఏమైనా ఉంటే బ్యాంకు మేనేజర్ దృష్టి తీసుకురావాలని అవగాహన కల్పించారు, దీంతో బ్యాంకు సేవలు బాగా అందుతున్నాయని ఖాతాదారులు అధికారుల దృష్టికి తెచ్చారు,ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ నాగేంద్ర తో పాటు ఎస్బిఐ సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

# మా విధులను నిబద్ధతతో నిష్పాక్షికంగా నిర్వహిస్తాం
## జెసి ప్రభాకర్ రెడ్డి వాఖ్యలను ఖండించిన అనంతపురం రేంజ్ డి.ఐ.జీ షేముషి

అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం, అక్టోబర్ 23:
తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి. ప్రభాకర్ రెడ్డి తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి పై చేసిన అవమానకర, అనుచిత వ్యాఖ్యలను అనంతపురం రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ షేముషి తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... మేము ఆల్ ఇండియా సర్వీసెస్ (ఏ ఐ ఎస్) సభ్యులమై, దేశం సేవ మరియు భారత పౌరుల సేవ చేయడమే మా ప్రధాన ధ్యేయం గా ఉంటాయనీ, మతం, ప్రాంతం, కులం, వర్ణం మొదలైన వాటి తేడాలు మా సేవా ధోరణిని ఏమాత్రం ప్రభావితం చేయవు అని పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు మా విధి నిర్వహణలో ఎటువంటి ఆటంకం కలిగించవనీ, మా నిబద్ధతను లేదా మనోధైర్యాన్ని దెబ్బతీయవనీ తెలిపారు.రాజ్యాంగం మరియు దేశములోని చట్టాలు మా దృష్టిలో అత్యున్నతమైనవనీ, మా చర్యలే మాటలకంటే బలంగా మాట్లాడతాయనీ పేర్కొన్నారు.ఒక ఐ.పి.ఎస్ అధికారి లేదా ఏ ప్రభుత్వ ఉద్యోగిని , అవమానకర భాషలో సంబోధించడం పరిపాలనా ప్రమాణాలకు విరుద్ధమని హెచ్చరించారు.పోలీసు శాఖ ప్రజా శాంతి, భద్రత మరియు చట్టస్వతంత్రత కాపాడటానికి నిరంతరం కృషి చేస్తుందనీ ,ఈ విధమైన వ్యాఖ్యలు ప్రజలకు మా సేవా భావం మరియు నిబద్ధతను ఏమాత్రం ప్రభావితం చేయవనీ పేర్కొన్నారు.



## మెగాస్టార్ చిరంజీవి 'మన శంకరవరప్రసాద్ గారు' షూటింగ్‌లో జాయిన్ అయిన విక్టరీ వెంకటేష్



మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మన శంకర వర ప్రసాద్ గారు. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం 2026 సంక్రాంతి పండుగకు ప్రేక్షకుల ముందుకు రానుంది. కామెడీ, ఎమోషన్, మాస్ ఎలిమెంట్స్ కలగలిపిన ఈ సినిమా పండగ సీజన్‌కు పర్ఫెక్ట్ ట్రీట్. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రాన్ని శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. ఈ2', 'ఈ3' లాంటి లాఫ్ రయాట్స్ ఇచ్చిన అనిల్ రావిపూడి, 'మన శంకర వర ప్రసాద్ గారు' మరోసారి విక్టరీ వెంకటేశ్‌తో జట్టుకట్టారు. ఐకానిక్ హీరోస్ చిరంజీవి ? వెంకటేశ్ ఒకే ఫ్రేమ్‌లో కనిపించడం అభిమానులకు డబుల్ ఫెస్టివల్. ఈ సినిమాలో వెంకటేశ్ లెంగ్తీ, క్రూషియల్ పాత్రలో కనిపించనున్నారు.

ప్రస్తుతం హైదరాబాద్‌లోని భారీ సెట్‌లో షూటింగ్ జరుగుతోంది. వెంకటేశ్ ఈరోజు షూట్‌కి జాయిన్ అయ్యారు. చిరంజీవి ? వెంకటేశ్‌లపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.

మేకర్స్ విడుదల చేసిన వీడియోలో చిరంజీవి సంతోషంగా వెంకటేశ్‌ను వెల్‌కమ్ చెబుతుండగా, వెంకటేశ్ తన మిత్రుడైన మెగాస్టార్ ను స్నేహంగా పలకరిస్తూ కనిపించారు. సెట్‌లో పండగ వాతావరణం స్పష్టంగా తెలుస్తోంది. మన శంకరవరప్రసాద్ గారు తెలుగు సినిమాలో బిగ్గెస్ట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఈ చిత్రం మ్యూజిక్ జర్నీ అట్టహాసంగా ప్రారంభమైయింది. ఫస్ట్ సింగిల్ మీసాల పిల్ల బ్లాక్‌బస్టర్ హిట్ అయ్యింది. ఈ సాంగ్ లో చిరంజీవి ప్లే ఫుల్ అవతార్‌లో నయనతారను ఆటపట్టిస్తూ స్క్రీన్ పై అద్భుతమైన కెమిస్ట్రీని షేర్ చేసుకున్నారు. ఈ చిత్రానికి సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించగా, సమీర్ రెడ్డి సినిమాటోగ్రాఫర్‌గా, తమ్మిరాజు ఎడిటర్‌గా, ఎఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ఎస్.కృష్ణ, జి.ఆది నారాయణ సహ రచయితలు. ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా పనిచేస్తున్నారు.

**నటీనటులు:** మెగాస్టార్ చిరంజీవి, నయనతార, వీటీవీ గణేష్

## 'ఫౌజీ'- అద్భుతమైన పోస్టర్ రిలీజ్

రెబెల్ స్టార్ ప్రభాస్, క్రియేటివ్ ఫిల్మ్ మేకర్ హను రాఘవపూడి దర్శకత్వంలో చేస్తున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ చప్రభాస్ హను కాన్సెప్ట్ పోస్టర్, ప్రీ-లుక్ తో భారీ అంచనాలను సృష్టించింది. మేకర్స్ ఈ రోజు టైటిల్ ని రివల్ చేశారు. సక్సెస్ ఫుల్ పాన్-ఇండియా బ్యానర్ మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో టి-సిరీస్ గుల్షన్ కుమార్ , భూషణ్ కుమార్ సమర్పిస్తున్న ఈ చిత్రానికి 'ఫౌజీ' అనే పవర్ ఫుల్ టైటిల్ పెట్టారు. ఫౌజీ టైటిల్ ప్రభాస్ సైనికుడి పాత్రను సూచిస్తుంది. 1940 నేపథ్యంలో సాగే ఈ కథలో కాలిపోయిన బ్రిటిష్ జెండా తిరుగుబాటుకు సంకేతంగా కనిపిస్తోంది. చుట్టూ వ్యాపించిన అగ్నిజ్వాలలు, అందులో దాగి ఉన్న సంస్కృత శ్లోకాలు, కోడ్ లాంటి చిహ్నాలు ఈ కథలోని మిథాలజికల్, హిస్టారికల్ అంశాలను సూచిస్తున్నాయి. ముఖ్యంగా మహాభారతంలోని కర్ణుడి ప్రతిరూపంగా హీరోను చూపించే తీరు అద్భుతం. పోస్టర్‌లో ఉన్న శ్లోకాలు చెబుతున్న భావం గమనిస్తే.. అతను పద్మవ్యూహాన్ని ఛేదించిన అర్జునుడిలా, పాండవుల పక్షాన నిలిచే ధర్మయోధుడు. గురువులేని యోధుడు అయిన ఏకలవ్యుడిలా, సహజసిద్ధమైన శౌర్యం కలవాడు. బ్రాహ్మణుడి జ్ఞానం, క్షత్రియుడి ధర్మం రెండూ అతనిలో వున్నాయి. ప్రభాస్‌ను క్లోజప్ షాట్‌లో చూపించిన తీరు అద్భుతం. అతని కళ్ళలో ఉన్న ఇంటెసిటీ, ఒక యోధుడి ఆత్మవిశ్వాసాన్ని తెలియజేస్తాయి. "ం ఃజీబిబిజీశ్రీతినీని చిష్ట్రనీ చిజీశ్రీనిబ ంశ్రీనీనివ" అనే ట్యాగ్‌లైన్ దేశం కోసం ఒంటరిగా పోరాడే సైనికుడి కథని సూచిస్తోంది. "ఫౌజీ" టైటిల్ పోస్టర్ అంచనాలకుమించి వుంది. ఎమోషన్‌కి, గ్రాండ్యూర్‌కి పేరుపొందిన హను




రాఘవపూడి, ప్రభాస్‌ని ఇంతకు ముందు ఎప్పుడూ చూడని పవర్ ఫుల్ అవతార్ లో చూపించబోతున్నారు. ప్రభాస్ సరసన హీరోయిన్‌గా ఇమాన్వీ నటిస్తోంది. అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద, భాను చందర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని నవీన్ ఎర్నేని, వై. రవి శంకర్ లు మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పనిచేస్తోంది. సినిమాటోగ్రఫీని సుదీప్ చటర్జీ (ఐఎస్‌సి) నిర్వహిస్తుండగా, సంగీతాన్ని విషాల్ చంద్రశేఖర్ అందిస్తున్నారు. అనిల్ విలాస్ జాధవ్ ప్రొడక్షన్ డిజైనర్, కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్. పవర్ ఫుల్ టైటిల్, గ్రేట్ విజువల్ ప్రెజెంటేషన్, టెక్నికల్ టాలెంట్ అన్నింటి కలయికతో "ఫౌజీ" ప్రభాస్ కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచే పాన్ ఇండియా చిత్రం అవుతుంది. ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ భాషల్లో విడుదల కానుంది.

**తారాగణం:** ప్రభాస్, ఇమాన్వి, మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, జయప్రద, భాను చందర్

## 'ఇట్లు మీా ఎదవ' నుంచి 'ఉన్నట్ట మరి లేనట్ట' సాంగ్ రిలీజ్ చేసిన హీరో శ్రీకాంత్

త్రినాధ్ కఠారి హీరోగా ఆయన స్వీయ దర్శకత్వంలో సంజీవని ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మాత బళ్లారి శంకర్ నిర్మిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ఇట్లు మీా ఎదవ. తెలుగు అమ్మాయి సాహితీ అవాంచ హీరోయిన్ గా నటిస్తున్నారు. వెయేళ్ళు ధర్మంగా వర్ధిల్లు అనేది ట్యాగ్ లైన్. ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది.

ఆర్పీ పట్నాయక్ ఈ సాంగ్ ని అద్భుతమైన మెలోడీగా కంపోజ్ చేశారు. పూర్ణాచారి ఆకట్టుకునే లిరిక్స్ రాశారు. ా ఖ చరణ్, శృతిక సముద్రాల వోకల్స్ మెస్మరైజ్ చేశాయి. సాంగ్ కి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది.

ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఇట్లు మీా ఎదవ టైటిల్ చాలా కొత్తగా వుంది. ఉన్నట్ట మరి లేనట్ట సాంగ్ చాలా అద్భుతంగా వుంది. ఆర్పీ పట్నాయక్ గారు ఎక్స్ట్రార్డినరీగా కంపోజ్ చేశారు. త్రినాధ్, సాహితీ జోడి చాలా బావుంది. ప్రొడ్యూసర్ శంకర్, డిఓపి జగదీష్ నాకు మంచి మిత్రులు. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్ చెప్తూ ఈ సినిమా విజయవంతం కావాలని కోరుకుంటున్నాను అని చెప్పారు.

ఈ చిత్రంలో తనికెళ్ల భరణి, గోపరాజు రమణ, దేవీ ప్రసాద్, సురభి ప్రభావతి, మధుమణి, తాగుబోతు రమేష్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.
ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకులు ఖీ ఖ పట్నాయక్ మ్యూజిక్ అందించడం విశేషం. జగదీష్ చీకటి డీవోపీగా పని చేస్తున్న ఈ చిత్రానికి ఉద్ధవ్ ూః ఎడిటర్.
ఈ చిత్రం షూటింగ్ పూర్తయింది. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.



తారాగణం: త్రినాధ్ కఠారి, సాహితీ అవాంచ, తనికెళ్ల భరణి, గోపరాజు రమణ, దేవీ ప్రసాద్, నవీన్ నేని, సురభి ప్రభావతి, మధుమణి, తాగుబోతు రమేష్, చలాకీ చంటి, జబర్దస్త్ నూకరాజు, జెమినీ సురేష్, డీడీ శ్రీనివాస్, రామజగన్



# ఆసీస్ అలవోకగా..!

- రెండో వన్డేలో 2 వికెట్లతో గెలుపు
- విరాట్ కోహ్లి మళ్లీ డకౌట్
- 0-2తో చేజారిన వన్డే సిరీస్
- భారత్ 264/9, ఆస్ట్రేలియా 265/8

**భారీ అంచనాలతో ఆస్ట్రేలియా గడ్డపై అడుగుపెట్టిన భారత్‌కు ఊహించని భంగపాటు. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ పునరాగమనాన్ని సిరీస్ విజయంతో సంబురం చేయాలని అభిమానులు ఎదురుచూడగా.. వరుస మ్యాచుల్లో ఆస్ట్రేలియా అదరగొట్టింది. బ్యాటర్లు నిరాశపరిచిన వేళ తొలుత భారత్ 264/9 పరుగులు చేయగా.. లక్ష్యాన్ని ఆసీస్ 46.2 ఓవర్లలోనే ఛేదించింది. మూడు మ్యాచుల వన్డే సిరీస్‌ను 2-0తో సొంతం చేసుకుంది. నామమాత్రమైన మూడో వన్డే సిడ్నీలో శనివారం జరుగుతుంది.**





ఆడిలైడ్‌లో ఆస్ట్రేలియా అలవోక విజయం సాధించింది. పరుగుల వేటలో బ్యాటర్లు, వికెట్ల వేటలో బౌలర్లు అంచనాలు అందుకోలేదు. గురువారం ఆడిలైడ్‌లో జరిగిన రెండో వన్డేలో భారత్ 2 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. 265 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 46.2 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి ఛేదించింది. మాథ్యూ షార్ట్ (74, 78 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సులు), కూపర్ (61 నాటౌట్, 53 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) అర్థ సెంచరీలతో చెలరేగారు. ట్రావిశ్ హెడ్ (28, 40 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), మిచెల్ ఓవెన్ (36, 23 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సులు) రాణించారు. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్ (2/37), అర్ష్‌దీప్ సింగ్ (2/41), హర్షిత్ రానా (2/59) రెండేసి వికెట్లు పడగొట్టినా.. ఆసీస్ బ్యాటర్లపై ఒత్తిడి పెంచటంలో విఫలం అయ్యారు. మరో 22 బంతులు ఉండగానే ఆసీస్ 2 వికెట్ల తేడాతో గెలుపొందింది.

మూడు మ్యాచుల సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. అంతకుముందు, తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 9 వికెట్లకు 264 పరుగులు చేసింది. రోహిత్ శర్మ (73, 97 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సులు), శ్రేయస్ అయ్యర్ (61, 77 బంతుల్లో 7 ఫోర్లు) అర్థ సెంచరీలతో ఆకట్టుకున్నారు. విరాట్ కోహ్లి (0) వన్డే కెరీర్‌లో తొలిసారి వరుస ఇన్నింగ్స్‌ల్లో డకౌట్ కాగా.. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (9) తేలిపోయాడు. కెఎల్ రాహుల్ (11), వాషింగ్టన్ సుందర్ (12), నితీశ్ కుమార్ రెడ్డి (8) నిరాశపరిచారు. ఆసీస్ బౌలర్లలో స్పిన్నర్ ఆడం జంపా (4/60) నాలుగు వికెట్లు పడగొట్టగా.. పేసర్ జేవియర్ బార్ట్‌లెట్ (3/39) మూడు వికెట్లు తీశాడు. ఆడం జంపా 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

**రాణించిన రోహిత్, శ్రేయస్**

తొలుత బ్యాటింగ్ చేసిన భారత్‌కు మరోసారి ఆశించిన ఆరంభం దక్కలేదు. రోహిత్ శర్మ (73) అర్థ సెంచరీతో మెరిసినా.. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (9), విరాట్ కోహ్లి (0) నిరాశపరిచారు. ఆసీస్ పేసర్ జేవియర్ బార్ట్‌లెట్ ఇన్నింగ్స్ ఏడో ఓవర్లో భారత్‌ను కోలుకోలేని దెబ్బకొట్టాడు. ఆ ఓవర్ తొలి బంతికి గిల్‌ను అవుట్ చేసిన జేవియర్.. ఐదో బంతికి విరాట్ కోహ్లిని ఎల్బీడబ్ల్యూగా అవుట్ చేశాడు. జేవియర్ దెబ్బకు భారత్ 17/2తో పీకల్లోతు కష్టాల్లో కూరుకుంది. రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్ పవర్‌ప్లేలో దూకుడు చూపించలేదు. దీంతో తొలి పది ఓవర్లలో భారత్ 29 పరుగులే చేసింది. ఆసీస్ పేసర్లు, స్పిన్నర్లు కట్టుదిట్టంగా బంతులేయటంతో రోహిత్, శ్రేయస్ ఆచితూచి ఆడారు. మూడో వికెట్‌కు 136 బంతుల్లో 118 పరుగుల భారీ భాగస్వామ్యం నిర్మించారు. రోహిత్ 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 74 బంతుల్లో అర్థ సెంచరీ సాధించగా.. శ్రేయస్ అయ్యర్ ఐదు బౌండరీలతో 67 బంతుల్లో ఫిఫ్టీ నమోదు చేశాడు. ఈ ఇద్దరు అర్థ సెంచరీలతో కుదురుకోవటంతో భారత్ మంచి స్కోరు సాధించేలా కనిపించింది. పవర్‌ప్లేలో జేవియర్ దెబ్బతీయగా.. మిడిల్ ఓవర్లలో స్పిన్నర్ ఆడం జంపా మాయ చేశాడు. రోహిత్ శర్మను మిచెల్ స్టార్క్ సాగనంపగా.. శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్ (44), కెఎల్ రాహుల్ (11), నితీశ్ కుమార్ రెడ్డి (8)లను ఆడం జంపా వెనక్కి పంపించాడు. మిడిల్ ఆర్డర్‌లో అక్షర్ పటేల్ విలువైన ఇన్నింగ్స్ ఆడినా.. భాగస్వామ్యాలు నమోదు కాలేదు. ఆరో వికెట్‌కు అక్షర్, వాషింగ్టన్ 39 పరుగులు జోడించగా.. తొమ్మిదో వికెట్‌కు అర్ష్‌దీప్, రానాలు 37 పరుగులు జత చేశారు. టెయిలెండర్ల సహకారంతో భారత్ 264 పరుగులు చేసింది. హర్షిత్ రానా (24 నాటౌట్, 18 బంతుల్లో 3 ఫోర్లు), అర్ష్‌దీప్ సింగ్ (13, 14 బంతుల్లో 2 ఫోర్లు) విలువైన పరుగులు జోడించారు.

**కూల్‌గా కొట్టారు!**

265 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 46.2 ఓవర్లలో ఊదేసింది. ఓపెనర్లు మిచెల్ మార్ష్ (11), ట్రావిశ్ హెడ్ (28) సహా అలెక్స్ కేరీ (9) త్వరగా నిష్క్రమించినా.. మాథ్యూ షార్ట్ (74), మాట్ రెన్షా (30), కూపర్ (61 నాటౌట్), మిచెల్ ఓవెన్ (36) మెరిశారు. మాథ్యూ షార్ట్ మూడు క్యాచులు వదిలేసిన భారత్.. భారీ మూల్యం చెల్లించింది. మిడిల్ ఆర్డర్‌లో షార్ట్, కూపర్‌లు 55 పరుగులు.. కూపర్, ఓవెన్ 59 పరుగులు జత చేయటంతో ఆసీస్ ఛేదన సులువైంది. టాప్ ఆర్డర్‌ను ఇరకాటంలో పడేసిన భారత బౌలర్లు.. లోయర్ మిడిల్ ఆర్డర్‌ను కట్టడి చేయటంలో తేలిపోయింది. ఫలితంగా వికెట్లు పడినా.. కంగారూ శిబిరంలో ఎటువంటి కంగారు కనిపించలేదు. హర్షిత్ రానా, నితీశ్ కుమార్ పరుగుల నియంత్రణ పాటించలేదు. ఓ ఎండ్ నుంచి ఒత్తిడి లేకపోవటం ఆసీస్ బ్యాటర్లకు కలిసొచ్చింది.

**స్కోరు వివరాలు**

**భారత్ ఇన్నింగ్స్:** రోహిత్ శర్మ (సి) హాజిల్‌వుడ్ (బి) స్టార్క్ 73, శుభ్‌మన్ గిల్ (సి) మార్ష్ (బి) జేవియర్ 9, విరాట్ కోహ్లి (ఎల్బీ) జేవియర్ 0, శ్రేయస్ అయ్యర్ (బి) జంపా 61, అక్షర్ పటేల్ (సి) స్టార్క్ (బి) జంపా 44, కెఎల్ రాహుల్ (బి) జంపా 11, వాషింగ్టన్ సుందర్ (సి) హాజిల్‌వుడ్ (బి) జేవియర్ 12, నితీశ్ కుమార్ (స్టంప్డ్) అలెక్స్ (బి) జంపా 8, హర్షిత్ రానా నాటౌట్ 24, అర్ష్‌దీప్ సింగ్ (బి) స్టార్క్ 13, మహ్మద్ సిరాజ్ నాటౌట్ 0, ఎక్స్‌ట్రాలు : 9, **మొత్తం:** (50 ఓవర్లలో 9 వికెట్లకు) 264.

**వికెట్ల పతనం:** 1-17, 2-17, 3-135, 4-160, 5-174, 6-213, 7-223, 8-226, 9-263.

**బౌలింగ్:** మిచెల్ స్టార్క్ 10-0-62-2, జోశ్ హాజిల్‌వుడ్ 10-2-29-0, జేవియర్ బార్ట్‌లెట్ 10-1-39-3, మిచెల్ ఓవెన్ 2-0-20-0, ఆడం జంపా 10-0-60-4, కూపర్ 3-0-11-0, మాథ్యూ షార్ట్ 3-0-23-0, ట్రావిశ్ హెడ్ 2-0-16-0.

**ఆస్ట్రేలియా ఇన్నింగ్స్:** మిచెల్ మార్ష్ (సి) రాహుల్ (బి) అర్ష్‌దీప్ 11, ట్రావిశ్ హెడ్ (సి) కోహ్లి (బి) రానా 28, మాథ్యూ షార్ట్ (సి) సిరాజ్ (బి) రానా 74, మాట్ రెన్షా (బి) అక్షర్ 30, అలెక్స్ కేరీ (బి) వాషింగ్టన్ 9, కూపర్ నాటౌట్ 61, మిచెల్ ఓవెన్ (సి) అర్ష్‌దీప్ (బి) వాషింగ్టన్ 36, జేవియర్ (సి) శుభ్‌మన్ (బి) అర్ష్‌దీప్ 3, మిచెల్ స్టార్క్ (సి) అక్షర్ (బి) సిరాజ్ 4, ఎక్స్‌ట్రాలు : 9, మొత్తం : (46.2 ఓవర్లలో 8 వికెట్లకు) 265.

**వికెట్ల పతనం:** 1-30, 2-54, 3-109, 4-132, 5-187, 6-246, 7-255, 8-260.

బౌలింగ్ : మహ్మద్ సిరాజ్ 10-0-49-1, అర్ష్‌దీప్ సింగ్ 8.2-0-41-2, హర్షిత్ రానా 8-0-59-2, వాషింగ్టన్ సుందర్ 7-0-37-2, నితీశ్ కుమార్ రెడ్డి 3-0-24-0, అక్షర్ పటేల్ 10-0-52-1.

